నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
శనివారం | 29 జూన్ 2024 | పేజీలు 16

# ఎట్టకేలకు బోన్‌లో చిక్కిన చిరుత


పచ్చర్ల వద్ద బోన్‌లో చిక్కిన చిరుతపులి

- ఊపిరి పీల్చుకున్న పచ్చర్ల ప్రజలు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది, శిరువెళ్ల మండలాల పరిధిలోని నంద్యాల -గిద్దలూరు రహదారిలోని పచ్చర్ల గ్రామం వద్ద ఎట్టకేలకు చిరుతపులి బోన్‌లో చిక్కింది. గత 10 రోజులుగా పచ్చర్ల గ్రామ ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేసిన చిరుతపులిని ఫారెస్ట్ అధికారులు బోన్‌లో చిక్కించుకొని తిరుపతి జూ పార్క్‌కు తరలించారు. ఇటీవల పచ్చనర్ల గ్రామంలోని మెహరున్‌బిను చంపిన ఈ చిరుతపులిని పట్టుకునేందుకు అటవీ అధికారులు శ్రమించారు. కుక్కను ఎరగావేసి చిరుతను బోన్‌లో చిక్కించుకున్నారు. మహానంది పరిసర ప్రాంతాలలో సంచరించే చిరుత ఇదేనా కాదా అనే కోణంలో పరిశీలిస్తున్నారు. ఇది కాకుండా మరొకటి

మిగతా 2లో

### అస్తవ్యస్థంగా మారిన
# ఎత్తిపోతుల పథకాలు

- అన్నదాతలకు శాపంగా మారిన పథకాలు
- దిక్కుదివానం లేకుండా ఉన్న పంప్‌హౌస్‌లు
- దొంగతనానికి గురైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు
- కోసిగిలో ఎత్తిపోతున్న ఎత్తిపోతుల పథకాలు
- లబోదిబోమంటున్న రైతులు

**కోసిగి మేజర్ న్యూస్:** అన్నదాతలు కోటి ఆశలతో వర్షాకాలం ప్రారంభమైతేనే ఒకవైపు వానదేవుడివైపు మరోవైపు ఎత్తిపోతుల పథకాలవైపు కొండంత ఆశపెట్టుకొని పంటలను సాగుచేసుకుంటే ఇటువర్షం అంటు ఎత్తిపోత పథకాలు తమ కళ్ళెదుటే ఎత్తిపోతున్న పథకాలను చూసి చలించిపోతున్న అన్నదాతలు కోసిగి మండలంలో కనిపిస్తుంది. కోసిగి మండలంలో గురురాఘువేంద్ర ప్రాజెక్టుల కింద పులికనుమ,దుద్ది, మూగుల దొడ్డి ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వాలు ఏర్పాటు చేశాయి. ఒక్కో ఎత్తిపోతల

మిగతా 2లో


ట్రాన్స్‌ఫారంలోని కాపర్ దొంగతనానికి గురైన ముగులదొడ్డి పంప్‌హౌస్ దృశ్యం

- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష
- రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా కార్యచరణ అమలు చేస్తాం

### కర్నూలు జిల్లాను
# అన్ని విధాల అభివృద్ధి చేస్తా


కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న పి.రంజిత్‌బాష

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ప్రజాప్రతినిధులు, జిల్లా ప్రజల సహకారంతో కర్నూలు జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ పి. రంజిత్‌బాష పేర్కొన్నారు. శుక్రవాం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఉదయం 10.15గంటలకు జిల్లా కలెక్టర్‌గా పి.రంజిత్‌బాష పదవీ బాధ్యతలను స్వీకరించారు. అనంతరం మత పెద్దలు సర్వమత ప్రార్థనలు చేసి కలెక్టర్‌ను ఆశీర్వించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ విలేఖరులతో మాట్లాడారు. కర్నూలు జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. కర్నూలు జిల్లా తనకు సొంత జిల్లాలాగా ఉందని, తన స్వస్థలం నందికొట్కూరు నియోజకవర్గమని, తన విద్యాభ్యాస్యం కొంతవరకు ఉమ్మడి కర్నూలు జిల్లాలోనే జరిగిందన్నారు. దాదాపు 20ఏళ్ల కితం ఉద్యోగ రీత్యా కర్నూలు జిల్లాను విడిచి వెళ్లడం జరిగిందని, తిరిగి సొంత జిల్లాకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతలకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించుకొని అమలు చేస్తానని,జిల్లా ప్రజలందరికీ మేలు చేకూరే విధంగా జిల్లా అడ్మినిస్ట్రేషన్ తరపున తీసుకోవాల్సిన అన్ని రకాల చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం నూతన కలెక్టర్‌కు జేసీ నారపురెడ్డి మౌర్య, ఆదోని సబ్‌కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మ, డీఆర్‌వో మధుసూధన్‌రావు, జిల్లా అధికారులు పుష్పగుచ్చాలతో అభినందనలు తెలిపారు.


పుష్పగుచ్ఛం అందజేస్తున్న జేసీ నారపురెడ్డి మౌర్య


వేదపండితుల ఆశీర్వాదం తీసుకుంటున్న దృశ్యం

### పాత నగరంలో
# రోడ్ల విస్తరణ

- చౌక్‌బజార్ నుండి జమ్మిచెట్టు వరకు రోడ్డు విస్తరణ జరగాలి
- వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ నుండి రాంబోట్ల దేవాలయం వెళ్లే దారిలో తీవ్ర ఇక్కట్లు..
- ప్రజలు అగీకరించేలా చూడండి
- కెఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులతో మంత్రి టి.జి.భరత్

2లో


టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి టీజీ .భరత్

# నగరంలో రెచ్చిపోయిన దొంగలు

- ఒకే ఇంట్లో 40 తులాల బంగారం,కిలో వెండి చోరీ


దొంగతనం జరిగిన దృశ్యం( ఫైల్‌ఫోటో)

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని 4వ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని బృందావన్ నగర్‌లో దొంగలు 40తులాల బంగారు నగలు, కిలో వెండి ఆభరణాలు చోరీ చేశారు. గత వారం రోజులుగా నగరంలోని 4వ పట్టణ పోలీసుస్టేషన్, తాలూకా పోలీసుస్టేషన్ పరిధిలో దొంగతనాలు

మిగతా 2లో

# యధేచ్ఛగా పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా

- పేదల బియ్యాన్ని బోకేస్తున్న వ్యాపారస్తులు
- ప్రజల వద్ద కిలోల ప్రకారం కొని పోగు చేసి వ్యాపారస్తులకు విక్రయిస్తున్న వైనం
- లారీల్లో బియ్యం అక్రమంగా కర్ణాటక ప్రాంతాలకు తరలిస్తున్న వ్యాపారస్తులు
- చూసినా..తెలిసినా..తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం

వార్త 2లో

### ప్రమాదకరంగా మారిన
# విద్యుత్‌తీగలతో జాగ్రత్త


విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి టీజీ భరత్

- విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి
- ప్రభుత్వాసుపత్రికి విద్యుత్ అంతరాయం ఉండకూడదు
- కొత్త సబ్‌స్టేషన్‌కు స్థలం కోసం మున్సిపల్ అధికారులతో చర్చిస్తా
- విద్యుత్ అధికారులతో సమీక్షలో మంత్రి టి.జి.భరత్

2లో

సూర్య

శనివారం | 29 జూన్ 2024

# ప్రమాదకరంగా మారిన విద్యుత్‌తీగలతో జాగ్రత్త

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** కర్నూలు పాత నగరంలోని వీధుల్లో చేతికందేలా వే లాడుతున్న విద్యుత్ తీగలతో ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని, వాటిని వెంటనే తొలగించి తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ అతిథిగృహంలో ఆయన జిల్లా విద్యుత్ అధికారులతో సమీక్షించారు. ఎన్నికలకు ముందు నగరంలోని వీధుల్లో పర్యటించిన టిజి భరత్ ఆ సమయంలో గుర్తించిన విద్యుత్ సమస్యలను ఆయా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కర్నూలు నగరంలో ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగ లు, ట్రాన్స్‌ఫార్మర్లతో ప్రమాదాలు జరుగుతున్నాయని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వీటి కారణంగా ప్రజల ప్రాణాలు ఇబ్బందుల్లో పడితే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. కర్నూలు సర్వజన ఆసుపత్రికి విద్యుత్ సరఫరాలో పలుమార్లు అంతరాయం కలుగుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఇదే పరిస్థితి కొనసాగితే పేదల ప్రాణాలకు ఇబ్బంది ఏర్పడుతుందని, ఇలాంటి దుస్థితి రాకూడదని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. నగరంలోని అశోకనగ ర్ వద్ద 33 కెవి సబ్‌స్టేషన్ నిర్మాణానికి అవసరమైన 10 సెంట్ల స్థలం గురించి మునిసిపల్ అధికారులతో మాట్లాడతానని టి.జి.భరత్ చెప్పారు. అవసరమైతే విద్యుత్‌శాఖ మంత్రితో చర్చిస్తానని ఆయన చెప్పారు. సమావేశంలో ఏపిఎస్పీ డిసిఎల్ ఎస్ఇ ఉమాపతి, అధికారులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్థంగా మారిన ఎత్తిపోతల పథకాలు



దొంగతనానికి గురైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

(మొదటి పేజీ తరువాయి)

పథకం నుండి 4వేల నుండి 2వేల ఎకరాల వరకు సాగు నీరు అందించేందుకు ఈ ఎత్తి పోతల పథకాలను చేపట్టారు. దాదాపుగా 10వేల ఎకరాలకు పైగా సాగునీరు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటుచేసిన ఈ పథకాలు అధికారుల నిర్లక్ష్యం వల్ల పూర్తిగా నీరుగారి పోతు న్నట్లు రైతులు ఆరోపిస్తున్నా రు. కొద్దిపాటి వర్షాలకు తుంగ భద్రనదిలో నీరు ప్రవహిస్తుం డడంతో ముగులదొడ్డి, దుద్ది, దొడ్డిబెళగల్ చెరువులకు నీటిని ఎత్తిపోసేందుకు దాదాపుగా 100మంది రైతులు ఎత్తిపోతల పంప్ హౌస్‌ల దగ్గరకు వెళితే అక్కడ అధికారులుగాని, కిందిస్థాయి సిబ్బందిలేక దిక్కుదివానం లేకుండా పథకాలకు తాళం వేశారు. ఉన్న సిబ్బందికి జీతాలు కూడా అందించకపోవడంతో దిక్కుదివాణం లేకుం డా పంప్‌హౌస్‌లుపడిపోయాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తంచేశారు. అయితే ముగులదొడ్డి పంప్‌హౌస్‌కు రైతులు వెళ్ళి చూడగా విద్యుత్ ట్రాన్స్‌ఫర్మర్‌లోని లక్షలాది రూపాయల కాపర్‌వైర్లను దొంగలించేందు కు దొంగలు దొంగతనానికి పాల్పడినట్లు రైతులు తెలిపారు. అయితే దొంగతనం జరిగే సమయంలో కొన్ని సందర్భాలలో చెడు వ్యక్తులను కూడా మంచి జరుగుతుందన్న సామెత కర్ణాటక అక్రమ మద్యం తరలించేందుకు వెళుతున్న వ్యక్తులు ఆ పంప్‌హౌస్ దగ్గరకు వెళ్ళిన సమయంలో దొంగలు దొంగతనానికి పాల్పడుతున్న విషయాన్ని గమ నించి అరుపులు, కేకలు వేయడంతో అక్కడి నుండి దొంగలు పారిపో యినట్లు రైతులు కూడా చెప్పడం జరిగింది. ఎలాంటి రక్షణ లేకపోవడంతో కోట్లాది రూపాయలు విలువచేసే వస్తువులకు కూడా



దిక్కుదివానం లేకుండా పడివున్న దుద్ది పంప్‌హౌస్

రక్షణ లేకపోయిందని రైతులు వాపోయారు. అలాగే ఈ దొంగతనంపై కూడా ఇరిగేషన్ అధికారులు కూడా కోసిగి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయితే ఇప్పటివరకు ముగులదొడ్డి పంప్‌హౌస్ ట్రాన్స్‌ఫార్మర్‌ల మరమ్మత్తు మాత్రం చేపట్టకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు లబోదిబోమని కొట్టుకుంటున్నారు. నీరు నదిలో ప్రవహించే సమయంలో అధికారులు ఇప్పటివరకు ఎలాంటి మరమ్మత్తు చేపట్టకుండా అక్కడి సిబ్బందిని ఏర్పాటుచేయకుం డా నిర్లక్ష్యం చేస్తున్నారని, వారి నిర్లక్ష్యం వల్ల మా జీవితాలకు శాపాలు గా మారాయని రైతులు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందిం చి పంప్‌హౌస్‌లు రక్షణ, సిబ్బంది ఏర్పాటుచేయాలని రైతులు కోరుతున్నారు.

**గురురాఘవేంద్ర డిఈ వివరణ:** గురురాఘవేంద్ర ప్రాజెక్టుల అస్తవ్యస్తంపై, మరమ్మత్తులపై గురురాఘవేంద్ర ప్రాజెక్టు డిఈని వివరణ కోరగా.. పంప్‌హౌస్ దగ్గర సిబ్బందిని ఏర్పాటుచేశామని ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. అలాగే ముగులదొడ్డి పంప్‌హౌస్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మత్తుల కొరకు ప్రతిపాదనలు పంపించా మన్నారు. నదిలో నీళ్ళు పుష్కలంగా ఉంటే నీటిని పంపిణీచేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

# ఎట్టకేలకు బోన్‌లో చిక్కిన చిరుత

(మొదటి పేజీ తరువాయి)



తిరుపతి జూకి తరలిస్తున్న సిబ్బంది

అయితే మహనంది పరిసర ప్రాంతాలలో కూడా బోన్‌ను ఏర్పాటు చేసి పట్టుకునేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ ఆపరేషన్‌లో రేంజర్ ఆఫీసర్ ఈశ్వరయ్య, డీఆర్‌ఓ నాగేంద్ర నాయక్, రాజు తదితర సిబ్బంది పాల్గొన్నారు. అలాగే నల్లమల అటవీ ప్రాంతం వెంట జంతువుల సంచారంపై బోర్డులను ఏర్పాటు చేశారు. వజ్రాల వేటకు వెళ్లవద్దని హెచ్చరికలు జారి చేశారు. ఎవరైనా అటవీ ప్రాంతంలో ప్రవేశిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు.

# పాతనగరంలో రోడ్ల విస్తరణ

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** తీవ్ర ట్రాఫిక్ సమస్య ఎదురవుతున్న పాతనగరంలో రోడ్ల విస్తరణ జరగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర మంత్రి టి.జి.భరత్ అన్నారు. శుక్రవారం కర్నూలు నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులతో ఆయన సమీక్షించారు. నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రోడ్ల విస్తరణ జరగాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అత్యంత రద్దీ ప్రాంతమైన పాతనగరంలో ప్రజలు తీవ్ర ట్రాఫిక్ సమస్యను ఎదుర్కొంటున్నారని ఆయన చెప్పారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని ఈ సమస్యను ఇప్పుడు పరిష్కరించేందుకు పూనుకుం టున్నామని ఆయన తెలిపారు. చౌక్‌బజార్ నుండి జమ్మిచెట్టు వరకు వెళ్లే దారితో పాటు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్, రాంబొట్ల దేవాలయం వెళ్లే దారిలో తీవ్ర ట్రాఫిక్ సమస్య ఉందని ఆయన చెప్పారు. ఈ దారిలో రోడ్ల విస్తరణ చేసేందుకు అవసరమైన కార్యాచరణ సిద్ధం చేయాలని ఆయన సూచిం చారు. ఇళ్లు, దుకాణాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరస్పరం ప్రజల అభిప్రాయం తీసుకుని చర్యలు ప్రారంభించాలని ఆయన చెప్పారు. ప్రజల అంగీకారం లేకుండా దౌర్జన్యంగా ఇళ్ళు కూల్చడాన్ని తమ ప్రభుత్వం అంగీకరించదని ఆయన స్పష్టం చేశారు. అయితే, రోడ్ల విస్తరణకు ప్రజలను సిద్ధం చేయాలని ఆయన చెప్పారు. నగరంలోని షరాఫ్‌బజార్, బిర్లాగేట్ వద్ద చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించే ముందు వారికి ప్రత్యామ్నాయం చూపించాలని ఆయన సూచించారు. ఏ ఒక్కరూ రోడ్డున పడకూడదని ఆయన సూటిగా చెప్పారు. భవిష్యత్తులో రోడ్లు ఆక్రమణకు గురి కాకుండా చూడాలని ఆయన చెప్పారు.

# నగరంలో రెచ్చిపోయిన దొంగలు

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతున్నాయి. తాలూకా పరిధిలోని పోలీసు కాలనీలో ఒకేరోజు ఐదు ఇళ్లలో చోరీలు జరుగగా దొంగలు భారీగా నగలు, అపహరించుకొని వెళ్లారు. బృందావననగర్‌లో నివాసముం టున్న శ్రీనివాసరావు ఈ నెల 19వతేదీన కొలిమిగుండ్ల మండలం కమ్మవారిపల్లెకు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లాడు. తిరిగి శుక్రవారం ఇంటికి వచ్చి చూసేసరికి ఇంట్లో బీరువాలో ఉన్న 40తులాల బంగారు, కిలో వెండి, 40ఇంచుల టీవీ దొంగలు దోచుకొని వెళ్లారని శ్రీనివాసరావు శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు 4వ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. నగరంలో 3వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్‌స్నాచింగ్‌లు అధికమయ్యాయి. 4వ పట్టణ మరియు తాలుకా పోలీసుస్టేషన్ పరిధిలో చోరీలు అధికమయ్యాయి. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు కోరుతున్నారు.

# యధేచ్చగా పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా

**హొళగుంద,మేజర్‌న్యూస్ :**

పిడిఎస్ పేదల బియ్యంను కొంత మంది వ్యాపారస్తులు బొక్కేస్తున్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో బియ్యంను అక్రమంగా కర్ణాటక ప్రాంతాలకు తరలించి ఏలా విక్రయించి భలేగా లబ్ధిపొందారో..అలాగే టీడీపీ ప్రభుత్వం వచ్చినా కూడా వదల కుండా వారితో పాటు మరి కొంత మంది జత కలిసి బియ్యంను యధేచ్చగా కర్ణాటక ప్రాంతాలకు తరలిస్తున్నారు.కొంత మంది పేదల వద్ద కిలో బియ్యం రూ.15 ప్రకారంగా కొని పోగా చేసి వ్యాపారస్తులకు రూ.20 ప్రకారంగా విక్రయిస్తున్నట్లు తెలిసింది.చౌకధర దుకాణంలో గానీ,ఎండియూలు వచ్చి రేషన్ కార్డుల దారులకు బియ్యం పంపిణి చేసే చాలు బియ్యం కొనేవాళ్ళు ఇండ్ల ముందు వాలిపోతారు. పోటీ పడి బియ్యంను కొనుగోలు చేస్తున్నారు.అలా కొనుగోలు చేసినా వారంత వ్యాపారస్తులకు విక్రయిస్తున్నారు.మండలంలో బియ్యం వ్యాపారం జోరుగా సాగుతుంది.బియ్యం కొనుగోలు చేసుకున్నా వ్యాపారస్తులు గదులల్లో నిల్వ చేసి రాత్రి వేళలో కర్ణాటక ప్రాంతాలకు తరలిస్తున్నా రు.వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయల లాగా సాగుతుంది సుమా.. దానికి తోడుగా మండలంలో కొంత మంది సబ్ డీలర్లు కూడా జత కట్టి బియ్యం వ్యాపారం చేస్తున్నట్లు సమాచారం.పేదలకు పంపిణి చేసిన దాంట్లో మిగిలిన బియ్యం కావచ్చు..లేదంటే పేదలకు వేసినా వెంటనే వారి వద్ద కొనుగోలు చేసినా తరవాత ఆ బియ్యంను పోగా చేసి వ్యాపారం చేస్తున్నట్లు తెలిసింది.గత ప్రభుత్వంలో భారీగా బియ్యం సేకరించి హొళగుందలో ఓ ఫోర్ మిల్లుకు తరలించి పిడిఎస్ బియ్యంను పాలిష్ చేసి సన్నా బియ్యంగా మార్చి అక్రమంగా కర్ణాట కకు తరలించే వారు.ప్రస్తుతం ఆ పోర్ మిల్లును వేరే వాళ్ళుకు అమ్మినట్లుగా సమాచారం. బియ్యం వ్యాపారస్తులు మిల్లుకు కాకుండా కర్ణాటకలో వ్యాపారస్తులతో ఒప్పందం కుదుర్చుకుని వారి చెప్పిన రేట్లకు బియ్యంను విక్రయించి భలేగా ఆదాయం పొందుతున్నారు. ఈ వ్యవహారం సంబంధి శాఖ అధికారులకు తెలిసినా..చూసినా ఏమాత్రం పట్టిచుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.వైసీపీ ప్రభుత్వంలో భాగా లంచాలకు అలవాట్లు పడినా అధికా రులకు ఈ టీడీపీ ప్రభుత్వంలో వేటు తప్పదని మండలంలోని కొందరు టీడీపీ నాయకులు అధికారులకు హెచ్చరిస్తున్నారు.ఇదిలా ఉండగా అక్రమ బియ్యం తరలిపోతున్న విషయంలో కొంత మంది భలేగా లబ్ధిపొందినట్లు మండలంలోని జోరుగా ప్రచారం జరగుతుంది.నిష్టూరం అవ్వడం కన్నా లారీని సీజ్ చేసి నాపని నేను చేసి ఉంటే భాగుండేదని ఓ అధికారి మేజర్‌న్యూస్‌తో వాపోయారు.

రెండో విడత ఐటీఐలో ప్రవేశాలకు

# దరఖాస్తుల ఆహ్వానం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల ప్రభుత్వపారిశ్రామిక శిక్షణ కేంద్రంలో రెండో విడత ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వా నిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. నంద్యాల ప్రభుత్వ ఐటీఐలో చేరదలుచుకున్న విద్యార్థినీ విద్యా ర్థులు జూన్ 9వ తేదీ నుంచి జూలై 24వ తేదీ సాయంత్రం 5గంటల వరకు వెబ్‌సైట్ లో దరఖాస్తు చేసుకోగలరు. వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు జూన్ 29వ తేదీ నుంచి జూలై 25వ తేదీ సాయంత్రం 5గంటల లోపు నంద్యాల ప్రభుత్వ ఐటీఐలో తమ సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేసుకోవాలని తెలిపారు. సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయిం చుకున్న విద్యార్థులు జూలై 27వ తేదీ నంద్యాల ప్రభుత్వ ఐటీఐలో జరిగే కౌన్సిలిం గ్‌కు హాజరు కావాలని ప్రిన్సిపాల్ కోరారు. ఐటీఐ విద్యార్హతతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో అనేక ఉద్యోగావకాశాలు కలవు. 10వ తరగతి పాస్, ఫెయిల్ అయిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలన్నారు. ఒక సంవత్సరం కోర్సులు మెకానికల్ డీజిల్, వెల్డర్, రెండు సంవత్సరం కోర్సులు డ్రాఫ్ట్‌మెన్ సివిల్, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్ దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను కలిసిన గ్రామీణ వైద్యుల సంఘం



**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ నియోజకవర్గంలో గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్క రించి గ్రామీణ వైద్యుల చట్టబద్ధత కు కృషి చేస్తామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. శనివారం ఆళ్లగడ్డ తాలూకా గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ గ్రామీణ వైద్యుల సంఘంబృందం ఆళ్లగడ్డ నూతన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, భార్గవ్ రామ్ నాయుడు దంపతులను మర్యాద పూర్వకంగా కలిసి వారికిశాలువాలు,పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామీణ వైద్యుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ గ్రామీణ వైద్యులకు అండగా ఉంటానని గ్రామీణ రైతుల సేవలు పల్లెల్లో ఎంతో అవసరం అని తెలిపారు. గ్రామీణ వైద్యుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి గ్రామీణ వైద్యుల చట్టబద్ధతకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల ఆళ్లగడ్డ తాలూకా సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, సంఘం నాయకులు విజయ్ కాంత్ రెడ్డి,తిరుపాల్ యాదవ్, వెస్లీ, రాజు ,మధుబాబు, చాగలమర్రి మాలిక్, నరసింహమ్, గురప్ప, శేఖర్, శ్రీను, అబ్దుల్ కలాం, ఎర్రగుంట్ల మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

# దోమల బారిన పడకుండా దోమతెరలు వాడాలి

### – డాక్టర్ పవన్‌కుమార్


వెంకటాపురం గ్రామంలో బ్లీచింగ్ చల్లిస్తున్న డాక్టర్ పవన్‌కుమార్, పిఎస్ ప్రభాకర్‌లు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** వర్షాకాలం ప్రారంభం కావడంతో దోమలు వ్యాప్తి చెంది వాటి ద్వారా వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని దోమల బారి నుంచి కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు తప్పని సరిగా దోమ తెరలు వాడాలని బైర్లూటి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు పవన్ కుమార్ అన్నారు. శుక్రవారం బైర్లూటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ డయోరియా , సీజనల్ వ్యాధుల బారిన పండకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కాలిచల్లార్చిన నీటిని తాగాలని, పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. డ్రైడే ఫ్రైడే సందర్భంగా మురుగు నీరు ఉన్న చోట గ్రామ కార్యదర్శి ప్రభాకర్ సహకారంతో బ్లీచింగ్ చల్లించడం, బావులు, ట్యాంకులను క్లోరినేషన్ చేయించడం జరిగిందన్నారు. ఇంటింటికి తిరిగి డయోరియా రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలు గురించి వివరించామన్నారు. అలాగే మలేరియా బారిన పడకుండా ఉండేందుకు తప్పనిసరిగా దోమతెరలు వాడాలన్నారు. 60 సంవత్సరాలు దాటిన వారు క్షయ వ్యాధి బారిన పడకుండా ఉండేందుకు బిసిజి వ్యాక్సిన్ వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, సిహెచ్ఓ యశోధ, ఆరోగ్య కార్యకర్త పద్మావతమ్మ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదు

### – జిల్లా పంచాయతీ అధికారి మంజుల వాణి


మాట్లాడుతున్న జిల్లా పంచాయతీ అధికారి

**గడివేముల, మేజర్‌న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయంలో ఈవో ఆర్డీగా విధులు నిర్వహిస్తున్న ఖాలిక్ బాషా పదవీ విరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎంపీడీవో శివరాంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పంచాయతీ అధికారి మంజులవాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి విధులకు చేరిన రోజే పదవి విరమణ ఎప్పుడు అనేది తెలుస్తుందని తెలిపారు. ఈవోఆర్డీ ఖాలిక్ బాషా 38 సంవత్సరాల ఉద్యోగ వృత్తిలో ఎక్కడ మచ్చ లేకుండా నీతి నిజాయితీగా తన ఉద్యోగభృతికి సేవలు అందించాలని కొనియాడారు. తను పనిచేసే సిబ్బందితో మరియు పంచాయతీ కార్యదర్శులతో పాటు పారిశుధ్య కార్మికులతో స్నేహభావంతో పనులు చేయించే వారు తను చేసే సర్వీసులో ఏ రోజు కూడా రిమార్కు లేకుండా తన ఉద్యోగానికి సేవలు అందించారని కొనియాడారు. అనంతరం పదవి విరమణ పొందిన ఈవోఆర్డి ఖాలిక్ బాషాకు తోటి సిబ్బంది ఎంపీడీవో శివరామిరెడ్డి పంచాయతీ కార్యదర్శులు, మరియు ఉపాధి సిబ్బంది జిల్లా పంచాయతీ అధికారి మంజులవాని పూలమాలతో, శాలువలతో సత్కరించారు. అనంతరం ప్రజాప్రతినిధులు జడ్పీటీసీ ఆర్బీ చంద్రశేఖర్‌రెడ్డి, మండల అధ్యక్షులు నాగమద్దమ్మ తహసిల్దార్ జమానుల్లఖాన్, రిటైర్డు ఎంపీడీవో అబ్దుల్ వహీద్, మాజీ మండల అధ్యక్షులు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, మండల టీడీపీ నాయకులు దేశం సత్యనారాయణరెడ్డి, చిందుకూరు సర్పంచ్ అనసూయమ్మ, పంచాయతీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది వివిధ గ్రామాల వాలంటీర్లు తదితరులు పూలమాలతో శాలువాలతో సత్కరించారు.

### బెవినేహల్, వీరాపురం గ్రామాల మధ్య

# సొంత నిధులతో రోడ్డు వేసుకున్న గ్రామస్తులు

**హాలహర్వి, మేజర్‌న్యూస్ :** హాలహర్వి మండలం బెవినేహల్, సాకిబండ, వీరాపురం గ్రామాల మధ్య ఉన్న మట్టి రోడ్డు గుంతలమయం అవడంతో ప్రజలు ఇబ్బందులు కు గురవడంతో బెవినేహల్ గ్రామ సర్పంచ్ జయశ్రీ భర్త బసవరాజు గౌడ్ ల ఆధ్వర్యంలో ఇరు గ్రామాల రైతులు దాదాపు లక్ష 20 వేల రూపాయలతో గరుసురోడ్డు వేసుకున్నారు. దీంతో బేబినేహల్, సాకిబండ, వీరాపురం గ్రామాల మధ్య రాకపోకలు సాఫీగా జరిగాయి. గతంలో అధికారులు కు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకున్న పాపాన పోలేదని అందుకే గ్రామస్తులంతా కలిసి సొంత నిధులతో రోడ్డు వేసుకున్నామని తెలిపారు.


బేవినేహల్, వీర్యాపురం గ్రామాల మధ్య గరుసు రోడ్డు వేసుకున్న గ్రామస్థులు


జేసిబి, ట్రాక్టర్‌లతో గరుసు రోడ్డు వేస్తున్న దృశ్యం

# అపర చాణక్యుడు పీవీ నరసింహారావు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** అపర చాణక్యుడు మన పీవీ నరసింహారావు అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కె.బాబురావు అన్నారు. నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీవీ నరసింహారావు 104వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ తెలుగు వారి ఖ్యాతిని ఖండాంతరాలకు వ్యాపింపజేసిన ఎందరో మహానుభావులోల పీవీ నరసింహారావు ఎనలేని కీర్తిని దక్కించుకున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేసిన హయాంలో భూసంస్కరణల చట్టాన్ని తీసుకవచ్చి వందలాది ఎకరాలు కలిగి ఉన్న భూస్వాముల నుంచి భూములను ఒకే చట్టం ద్వారా ప్రభుత్వం స్వాధీనం చేసుకునేట్టు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌బాబు, మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీక్రిష్ణ, పీసీసీ ప్రధాన కార్యదర్శిదామోదరం రాధాక్రిష్ణ, డీసీసీ గౌరవ అధ్యక్షుడు ఉండవల్లి వెంకటన్న, డీసీసీ కో–ఆర్డినేషన్‌కమటీ చైర్మన్ అనంతరత్నం మాదిగ, ఐఎన్‌టీసీ జిల్లా అధ్యక్షుడు బతుకన్న పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న దృశ్యం



# బి.కోడూరు సంకులమ్మ దేవాలయంలో చోరీ

### – దాదాపు రూ.50 వేల వెండి ఆభరణాలు దొంగలింపబడిన వైనం

**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలో బి.కోడూరూ గ్రామంలో సుంకులమ్మ దేవి ఆలయంలో చోరీ జరిగినట్లు గ్రామస్థులు ఆరోపించారు. గురువారం అర్ధరాత్రి దేవాలయంలో చోరీ జరిగిందని దాదాపు ఎభై వేల రూపాఎల విలువ గల వెండి ఆభరణాలు దొంగలు ఎత్తుకెళ్ళినట్లు తెలిపారు. సుంకులమ్మ దేవికి సంబంధించిన వెండి కిరిటం, వెండి హారాలతో పాటు తొడుగులు దొంగలించారని శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. ఇంటి దొంగలే దొంగతనం చేసినట్లు గ్రామంలో పలువురు ప్రజలు చెప్పుకోవడం చర్చనీయాంశమైంది.


సుంకులమ్మదేవి వెండి ఆభరణాలు దొంగిలించిన దృశ్యం

### మాజీ సర్పంచ్ కుటుంబాన్ని

# పరామర్శించిన గౌరువెంకట్‌రెడ్డి



**ఓర్వకల్లు, మెజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కాల్వ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భాకర్ సాహెబ్ కుటుంబాన్ని టిడిపి సీనియర్ నాయకులు నందికొట్కూరు నియోజకవర్గం ఇంచార్జ్ వెంకట్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. మాజీ సర్పంచ్ కుమారుడు టిడిపి నాయకుడు గోకర్ భాష అనారోగ్యం కారణంగా చనిపోవడంతో పార్థివా దేహాన్ని సందర్శించి నివాళు లర్పించి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి నాగిరెడ్డి గ్రామ నాయకులు రజాక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

### పీఎం కిసాన్ పథకం కోసం

# రైతులు ఈ .కె.వై.సి చేయించుకోవాలి


సీజ్ చేసిన ఎరువులతో వ్యవసాయ అధికారి శివశంకర్

**హాలహర్వి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో పిఎం కిసాన్ 5 శాతం ఫిజికల్ వెరిఫికేషన్ ఉన్న రైతులు రైతు భరోసా కేంద్రాల దగ్గర ఈ కేవైసీ చేయించు కోవాలని మండల వ్యవసాయ అధికారి శివశకంకర్ తెలిపారు. శుక్రవారం మండలంలోని చింతకుంట శ్రీ మురడి ఆంజనేయ స్వామి ఎరువుల దుకాణము తనిఖీలో భాగంగా న్యూ యాంకర్ కంపెనీకి చెందిన ఖుషి ప్రోడక్ట్ ను సరైన ఇన్వాయిస్ మరియు కంపెనీ పత్రాలు లేకపోవడం వల్ల అమ్మకాలు నిలిపివేయాలని డీలర్లకు సూచించారు. అనంతరం రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఖరీఫ్ 2024–25 ఏడాదిలో భాగంగా 630 మట్టి నమూనాలను మండలానికి టార్గెట్ ఇవ్వడం జరిగిందని రైతుభరోసా కేంద్ర పరిధిలో 43 నుంచి 45 వరకు మట్టి నమూనాలను సేకరించడం జరుగుతుందని అన్నారు. అలాగే సీజ్ చేసిన ఎరువుల విలువ రూ. 1,99,600 ఉంటుందని అన్నారు. పీఎం కిసాన్ 5 శాతం వెరిఫికేషన్ లో భాగంగా 2022 సంవత్సరానికి 233 మంది, 2023 సంవత్సరానికి 262, 2024లో ఇప్పటివరకు 193 మంది రైతులు ఫిజికల్ వెరిఫికేషన్ లో భాగంగా ఈకేవైసి చేయించుకోవడం జరిగిందని మిగతా రైతులు కూడా రైతు భరోసా కేంద్రాలను దగ్గరకు వెళ్లి ఫిజికల్ వెరిఫికేషన్ కంప్లీట్ చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### బీసీల ముద్దు బిడ్డ 'పల్లా'ను సత్కరించిన

# ఏవీఆర్ ప్రసాద్


ఎమ్మెల్యే పల్లాను సత్కరిస్తున్న ఏవీఆర్ ప్రసాద్

నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ : బీసీల ముద్దుబిడ్డ గాజువాక నియోజకవర్గంలో రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీ సాధించిన ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్‌ను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ప్రొద్దుటూరు నియోజకవర్గం పరిశీలకుడు ఏవీఆర్ ప్రసాద్ సత్కరించారు. శుక్రవారం విజయవాడ టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఏవీఆర్ ప్రసాద్ ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గోవింద నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పేద విశ్వబ్రహ్మణ కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు సిటీ, మేజర్‌న్యూస్:** నగరానికి చెందిన ఓ నిరుపేద విశ్వబ్రహ్మణ కుటుంబానికి ఓం శ్రీ విరాట్ విశ్వకర్మ యువజన సంఘం ఆర్థిక సాయాన్ని అందజేసింది. పెద్దకురాజాల గ్రామానికి చెందిన కె.లక్ష్మయ్య ఆచారి గత కొన్ని నెలల క్రితం కర్నూలుకు వచ్చి జీవనం సాగిస్తున్నాడు. అయితే ఆకస్మాత్తుగా శుక్రవారం మృతిచెందడంతో ఆయన కుటుంబానికి రూ.15వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓంశ్రీ విరాట్ విశ్వకర్మ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు శ్రీకాంత్ ఆచారి, ప్రవీణ్‌కుమార్ ఆచారి, అధ్యక్షుడు శేఖర్ ఆచారి, ఉపాధ్యక్షులు మధు ఆచారి, సతీష్‌కుమార్ ఆచారి, సెక్రటరీ వెంకటేశ్వర్లు, సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజలు పరిశుభ్రతను పాటించాలి



నీటి నిల్వలను పరిశీలిస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** ప్రజలు పరిశుభ్రతను పాటిస్తే అంటువ్యాధులను అరికట్టవచ్చని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వై.ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం నగరంలోని షరీన్‌నగర్‌లో పరిధిలో నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడతూ ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. కావునా ప్రజలు ఇంటి చుట్టూ నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. నీటిని వేడి చేసి చల్లారిన తర్వాత తాగాలన్నారు. రాత్రిళ్ల సమయంలో దోమ తెరలు వాడాలన్నారు. జూలై 1వతేదీ నుంచి ఆగస్టు 31వతేదీ వరకు డయేరియా నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కమ్యూనిటీ మొబిలైజర్ ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవి, శానిటరీ కార్యదర్శి రాజశేఖర్, ఆరోగ్య, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## విచారించి మాకు న్యాయం చేయండి



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** అటవీ శాఖ అధికారులు మా భూములను ఖాళీ చేయాలని ఆదేశిస్తున్నారని విచారించి మాకు న్యాయం చేయండి అని గుమితం తండాకు చెందిన రైతులు అన్నారు. శుక్రవారం జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యను కలిసి రైతులు వినతిపత్రం అందజేశామని తెలిపారు . వివరాల మేరకు మండల పరిధిలోని బ్రాహ్మణ పల్లె పంచాయితీ (మజీరా) గుమితం తండాలో సర్వేనెంబర్ 343 34 345 346 గల భూములు మా పెద్దల నుండి మాకు సంక్రమించిందని ఈ భూములకు మాకు డిపట్ట రెవెన్యూ రికార్డులో పాస్ బుక్ వన్ బి అడంగల్ మా పేర్ల మీద ఉన్నాయని ఈ భూములలో అటవీ శాఖ అధికారులు 26.6.2024న మాకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా సర్వే చేసి సరిహద్దురాలు ఏర్ప రిచి మా భూములను ఖాళీ చేయాలని ఆదేశించారని ఈ భూములతోనే మేము జీవన ఉపాధి చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నామని ఈ విషయంపై న్యాయ ప్రకారం విచారించి మాకు న్యాయం చేయాలని గుమ్మితం తాండ రైతులు సాయి చరణ్ నాయక్ నారాయణ నాయక్ లోక నాయక్ లాలు నాయక్ బాలు నాయక్ కృష్ణా నాయక్ కోరారు.

## బయో గ్యాస్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేయండి



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** కర్నూలు నగరంలో బయోగ్యాస్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని సీక్యాంపు మాజీ కార్పొరేటర్ సురేందర్ రాష్ట్ర పరిశ్రమల శాక మంత్రి టీజీ భరత్‌ను కోరారు. ఈ మేరకు శుక్రవారం మంత్రి టీజీ భరత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు మంత్రి టీజీ భరత్ అనుకూలంగా స్పందించారని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే బయోగ్యాస్ ప్లాంట్‌ను త్వరలో అధికారులతో చర్చించి ఏరాప్టు చేసే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా ఏడాదికి రూ.4లక్షలు డబ్బు వృధా కాకుండా ఆదా అవుతుందని మంతి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

## నేడు రూములు బహిరంగ వేలం

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** ఓర్వకల్లు గ్రామ పంచాయతీలోని రూములను నేడు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఈఓఆర్డి సుబ్బరాయుడు శుక్రవారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. ఓర్వకల్లు గ్రామపంచాయతీ కి సంబంధించిన బండ్లమెట్ట పంచాయతీ రూములను బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఈ వేలంలో పాల్గొనదలచిన వారు బండ్లమెట్ట రూముకు చెల్లించవలసిన డిపాజిట్ 25000 మిగతా రూములకు రూ.వెయ్యి చొప్పున డిపాజిట్ చెల్లించాలని షరతుల ప్రకారం వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలంపాటలో పాల్గొనదలచిన వారు రేషన్, ఆధార్ కార్డ్, ఆస్తి విలువ ధ్రువీకరణ పత్రము జత చేయవలెనని తెలిపారు.

తెదేపా రాష్ట్ర అధ్యక్షులుగా పల్లా శ్రీనివాసయాదవ్ ఎంపిక పట్ల

## టిడిపి నాయకులు హర్షం

### పల్లా శ్రీనివాసయాదవ్‌ను సన్మానించిన రాష్ట్ర గొర్రెల సంఘం ఛైర్మెన్ నాగేశ్వరరావు యాదవ్

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అద్యక్షులుగా గాజువాక ఎంఎల్‌ఏ పల్లా శ్రీనివాసయాదవ్‌ను ఎంపిక చేయడం పట్ల యాదవసంఘం నాయకులు రాష్ట్ర గొర్రెల సంఘం చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్‌తో పాటు బీదరవిచంద్ర,బాలాజి యాదవ్‌లు శాలువా కప్పి పూలమాలతో సన్మానం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బిసిలకు రాష్ట్ర అద్యక్ష పదవి ఇవ్వడం తెలుగుదేశం పార్టీకే చెందుతుందని బిసిలలో వెనుకబడిన యాదవ సామాజిక వర్గానికి చెందిన పల్లా శ్రీనివాసయాదవ్‌ను ఎంపిక చేయడం పట్ల యాదవ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. టిడిపి పార్టీ పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,జాతీయ కార్యదర్శిలోకేష్‌లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో అత్యధిక మెజారిటితో గెలిచిన పల్లా శ్రీనివాసయాదవ్‌కు చంద్రబాబు సముచిత స్థానం కల్పించారని అలాగే నామినేటెడ్ పదవులలో కూడా బిసిలకు తగిన న్యాయం చేయాలని వారు కోరారు.



పల్లా శ్రీనివాసయాదవ్ ను సన్మానిస్తున్న యాదవ సంఘం నాయకులు నాగేశ్వరరావు యాదవ్



తెదేపా రాష్ట్ర అద్యక్షుడు పల్లా శ్రీనివాసయాదవ్‌ను సన్మానిస్తున్న మంత్రి నారా లోకేష్

## వివాహ వేడుకల్లో టిడిపి యువ నాయకులు గిరిమల్లేష్‌గౌడు

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** ఆలూరు పట్టణంలో మాజీ కో అప్షన్ మెంబర్ టిడిపి నాయకులు జిలాన్ కుమారుడి పెళ్లి వేడుకలకు యువ నాయకులు గిరి మల్లేష్ గౌడు హాజరై వధూవరులను ఆశీర్వందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ముస్లిం,మైనార్టీలకు అండగా ఉంటుందని రంజాన్‌తోఫాతో పాటు ముస్లిం మహిళలకు దుల్హన్ పథకంలో భాగంగా లక్ష రూపాయలు అందిస్తారని అన్నారు. యువ నాయకులు లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. కార్యక్రమంలోటిడిపి నాయకులు నరసప్ప, నారాయణ, వన్నూర్‌వలి, సోమశేఖర్, యంకన్న, నెట్టెప్ప, రాము యాదవ్, అంజి, అంబన్న, శివ, వీరేష్, రామాంజినేయులు, ముద్దరంగయ్య, రాజశేఖర్, లక్ష్మిపతి, రమేష్‌లు పాల్గొన్నారు.



వరుడుతో టిడిపి యువ నాయకుడు గిరిమల్లేష్ గౌడు

## రూ.20లక్షలతో ఆలయ నిర్మాణం వేగవంతం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కడమకుంట్ల గ్రామంలో వేగవంతంగా త్రిమూర్తుల ఆలయ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ ఆలయంలో విష్ణువు, శివుడు, కృష్ణుడు దేవతామూర్తులను ప్రతిష్టించడం జరుగుతుంది. దాదాపు రూ.20లక్షలతో ఆలయ నిర్మాణ పనులు జరుగుతునానయి. గత కొన్ని సంవత్సరాల క్రితం ఈ పారతంలో శ్రీవైశ్యరాయ ఆలయం ఉన్నట్లు దేవాదాయ శాఖ రికార్డుల్లో ఉన్నట్లు ఆ గ్రామానికి చెందిన భక్తులు ఎర్రలింగన్న తెలిపారు. దేవాదాయ శాఖలో 43276నెంబరుతో కడమకుంట్లలో శ్రీవైశ్యరాయ ఆలయం ఉన్నుట్లు దేవాదాయ శాఖ అధికారులు గుర్తించారని తెలిపారు. ఈ ప్రాంతంలోనే కడమకుంట్ల గ్రామస్తులు భక్తుల సహకారంతో త్రిమూర్తుల ఆలయాన్ని నిర్మిస్తున్నారు. నిర్మాణ పనులు పూర్తయిన వెంటనే ఆలయంలో త్రిమూర్తుల విగ్రహాలను ప్రతిష్టించనున్నారు.



కడమకుంట్లలో నూతనంగా నిర్మిస్తున్న త్రిమూర్తుల ఆలయం



షోరూమ్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

### షోరూమ్, రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న

## మంత్రులు

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు అర్బన్ పరిధిలోని నంద్యాల చెక్‌పోస్టు కూడలిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్‌ఎల్‌వీఆర్ బైక్ మోటార్స్ షోరూమ్, పుల్లారెడ్డి కాలేజ్ వద్ద ఏర్పాటు చేసిన రెడ్డీస్ రెస్టారెంట్ ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర మంతులు బీసీ జనార్ధన్‌రెడ్డి, టీజీ భరత్, పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డిలు పాల్గొన్నారు. రిబ్బన్ కట్ చేసి వాటిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డి, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ పాల్గొన్నారు.

### ఎన్టీఆర్ గృహాలకు

## బిల్లులు మంజూరు చేయండి

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణం పథకం కింద పక్కా గృహాలు నిర్మించుకున్న గిరిజనులకు ప్రస్తుత టీడీపీ ప్రభుత్వం పెండింగ్ బిల్లులను చెల్లించాలని గిరజినులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మండలంలోని ఎల్లమ్మగుట్ట తాండలో 12మంది పనులకు 2018-19 సంవత్సరంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద పక్కా గృహాలు మంజూరయ్యాయి. దీంతో గిరిజనులు గృహ నిర్మాణ పనులు చేపట్టారు. అప్పట్లో ఒక్కొక్క లబ్దిదారుడికి ప్రభుత్వం రూ.25వేలు కూడా చెల్లించింది. అలాగే మరికొంతమంది బిల్లులు రాలేదు. అయితే వైసీపీ ప్రభుత్వం రావడంతో గిరిజనులు నిర్మించుకున్న పక్కా గృహాలకు ఒక్క రూపాయి బిల్లు కూడా గత ఐదేళ్లలో రాలేదు. అయితే గిరిజనులు అప్పులు చేసి తమ ఇంటి నిర్మాణాలను పూర్తి చేసి ఇళ్లలో చేరారు. అందువల్ల గత టీడీపీ ప్రభుత్వంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద మంజూరైన లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు పూర్తి చేసిన వారందరికీ ప్రస్తుత ప్రభుత్వం పెండింగ్ బిల్లులను చెల్లించాలని గిరిజనులు కోరుతున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం లబ్ధిదారుడు రాజునాయక్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో తమకు ఒక్క రూపాయి కూడా ఇంటి నిర్మాణాలకు బిల్లులు మంజూరు కాలేదని, కావునా తెలుగుదేశం ప్రభుత్వంలో బిల్లులు మంజూరు చేయించాలని ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.



మాట్లాడుతున్న ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం లబ్ధిదారులు

# ఎమ్మిగనూరు వైసిపి పతిష్ట న్యాయకత్వంతో ఉంది





- రానున్న రోజుల్లో మళ్ళీ వైసిపి దే విజయం
- సూపర్ సిక్స్ హామీలు బాబు అమలు చేయలేరు
- ఎవ్వరు అధైర్యం చెందవద్దు.. మేమున్నాం
- మన హయాంలో ప్రశాంత వాతావరణం అందించాం
- ఏడాది లో ప్రజలకు తెలిసి వస్తుంది
- సహనం పట్టండి : బుట్టా, ఎర్రకోట అండదండలు ఇస్తాం

**ఎమ్మిగనూరుప్రతినిధి, మేజర్‌న్యూస్ :** ఎప్పటికైనా ఎమ్మిగనూరు వైసిపిలో పతిష్ట నాయకత్వం కొనసాగుతూనే ఉంటుంది.. గ్రామ, మండల, నియోజకవర్గం స్థాయిలో మన బలం ఏ పార్టీకి లేదు.. చంద్రబాబు ఇచ్చిన అపద్దపు హామీలు నమ్మి ప్రజలు ఓటేశారు.. ఒక అరునెలలు ఓపిక పట్టండి జనం లో టీడీపీ పట్ల వ్యతిరేకత వస్తుంది..స్థానిక సంస్థలు ఎన్నికల నాటికి మరో వైసిపి ప్రభంజనం ఆరంభమవుతుందని ఎవరు అధైర్యం పడకండి అంటూ మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, మాజీ ఎంపీ బుట్టా రేణుక అభయం ఇచ్చారు. శుక్రవారం వారం వైసిపి కార్యాలయంలో గోనెగండ్ల మండల వైసిపి శ్రేణులతో ఆత్మీయ సమావేశం లో వారు మాట్లాడుతూ చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేరని దీంతో రానున్న 2029 ఎన్నికల్లో మరోసారి వైసీపీ విజయం ఖాయం అంటూ జోష్యం చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలకు ప్రజలు ఆకర్షితులై ఓట్లు వేశారు కానీ గతంలో చంద్రబాబు రైతులకు పొదుపు మహిళలకు చేసిన మోసాలు వారికి గుర్తుకు వచ్చుంటే మళ్ళీ మన జగనన్న నే ముఖ్యమంత్రి అయ్యుండే వారు అన్నారు. అసత్య ప్రచారాలతో గద్దెనెక్కడం బాబుకు వెన్నుతో పెట్టిన విద్యనే అని ఆరోపించారు.. ల్యాండ్ టైటిలింగ్ పైన ఎల్లో మీడియా ను వాడుకొని కేంద్రం అమలు పరిచిన పతకాన్ని జగనన్న పై రుద్ది అపద్దపు ప్రచారం చెయ్యడంతో మన ఓటు బ్యాంక్ కేవలం 6 శాతం మాత్రమే తగ్గించారన్నారు.. దాన్ని పుంజుకోవడానికి ఎక్కువ సమయం కూడా లేదన్నారు. మన పాలనలో ఏనాడూ కూడా శాంతి భద్రతలకు విఘతం కలిగించ కుండ శాంతియుత వాతావారం కలిపించాం అని గుర్తు చేశారు. సహనం తో వుండండి కానీ మితి మీరిన సహనం అయితే ఉండకండి అంటూ అందుకు మేముకూడా అండగా ఉంటాము అంటూ భరోసా ఇచ్చారు.ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు నాయకునికి వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.. ఎలాగైనా ఆంధ్రప్రదేశ్లో అధికారంలోకి రావాలని చంద్రబాబు నాయుడు చేసిన కుయుక్తులు ప్రజలు నమ్మబట్టే జగనన్న ఓటమికి కారణాలు అయ్యాయి అన్నారు.. ఓటమితో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి నాయకుడికి కార్యకర్తకు అండగా నిలు స్తామని వారి పేర్కొన్నారు మన చేతిలో ఇంకా సర్పంచ్లు ఎంపీటీసీలు మున్సిపల్ కౌన్సిలర్లు జడ్పిటిసిలు జడ్పీ పి అన్ని మరో రెండేళ్లు ఉంటాయని, స్థానిక సంస్థలు ఎన్నికలు వచ్చేలోగా ప్రజా వ్యతిరేకత ప్రభుత్వం ఎదుర్కొంటుంద న్నారు. మరో రెండేళ్లు ఓపికతో వైకాపా ప్రజా ప్రతినిధులు ఎవరు ప్రలోభాలకు తలొగ్గద్దు అన్నారు. చట్టాలు మారుతున్న నేపథ్యంలో ఏ ఒక్క కార్యకర్త కూడా సామాజిక మాధ్యమాల్లో కూడా కేసులు పెడితే ఎఫ్ఐఆర్ చేయాల్సిన బాధ్యత పోలీసులపై ఉంటుందని రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వం ఇది ప్రజల ముందుకు తీసుకువస్తుంది అన్నారు.. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరిట చంద్రబాబు నాయుడు చేసిన అబద్ధపు ప్రచారమే రైతులను నమ్మడం దారుణ మన్నారు. రైతుల భూములకు చట్టబద్ధత కల్పించే యాక్ట్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అన్నారు.. ఎవరు భూమిని దోచుకోవాల్సిన పని జగనన్నకు లేదన్నారు.. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన ఈ పథకాన్ని చంద్రబాబు తప్పు అనే ప్రజలను మభ్య పెట్టడం వల్లనే రైతులు మోసపోయారన్నారు.. చంద్రబాబు చేస్తే సంసారం అంటాడు.. ఇతరులు చేస్తే అది వ్యభిచారంగా వర్ణిస్తారని ఎద్దేవా చేశారు.. 2009 ఎన్నికల వరకు అందరూ ఓపిక బట్టి ఉండాలని మీ అందరికీ మేము అండదండగా ఉంటాం అన్నారు ఈకార్యక్రమంలో బుట్టా నీలకంఠ, బుట్టా ప్రతుల్, బి ఆర్ బసిరెడ్డి, వేముగోడు కృష్ణరెడ్డి, బందే నావాజ్, కాశిరెడ్డి, నాగేష్ నాయుడు, భాస్కర రెడ్డి , నురహమ్మద్, రంగారెడ్డి,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

# టిడ్కో లబ్ధిదారులు ఇళ్లలో చేరండి

- నౌకర్యాల కల్పనకు కృషి చేస్తా
- ఎమ్మెల్యే పార్థసారధి



టీడ్కో ఇళ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**ఆదోని, మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి ఆవాజ్ యోజన కింద టీడ్కో ఇళ్లు పొందిన లబ్ధిదారులు ఇళ్లలో చేరాలని ఎమ్మెల్యే, డాక్టర్ పార్థసారధి పేర్కొన్నారు. శుక్రవారం శిరుగుప్ప క్రాస్‌లో ఉన్న ఇళ్లను టీడ్కో అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల డబ్బులతో ప్రజల కొరకు ఏర్పాటు చేసిన 4,700గృహాల్లో దాదాపు 2వేల గృహాలు పూర్త అయ్యాయని, వాటిలో వెంటనే ప్రజలు నివాసం ఏర్పాటు చేసుకుంటే ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాలను వెంటనే కల్పిస్తామన్నారు. అదేవిధంగా టీడ్కో ఇళ్లనుండి ప్రజలకు, పట్టణాలకు ట్రాన్స్‌పోర్టేషన్ కొరకు ఆర్టీసి వాళ్లతో మాట్లాడి బస్సు ఏర్పాటు చేస్తానని, ప్రజలు వస్తే, షేర్ ఆటో వసతి, ఇక్కడ ప్రజలకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తామన్నారు. ప్రజల కొరకు పోలీస్ ఫికెట్‌ను ఏర్పాటు చేస్తామని, ప్రజల ఆరోగ్యం కొరకు పిహెచ్‌సి సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని, కావున లబ్దిదారులందరూ కూడ తమకు కేటాయించిన ఇళ్లలో చేరాలని ఎమ్మెల్యే అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టీడ్కో ఎస్.ఈ రాజశేఖర్, డిఈ, ఎఈ, జనసేన నియోజకవర్గ సమన్వయ కర్త మల్లప్ప, బిజెపి అసెంబ్లీ కో-కన్వీనర్ నాగరాజుగౌడ్, నాయకులు జిందే సాయికుమార్, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పుడే అభివృద్ధి మొదలైంది మంత్రి బీసీ

- బనగానపల్లెలో సుందరంగా తీర్చిదిద్దుతా
- పట్టణంలో పలు కాలనీలో పర్యటన

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో మరియు బనగానపల్లె నియోజకవర్గంలో ఇప్పుడే అభివృద్ధి మొదలైందని రాష్ట్ర ఆర్.అండ్.బిశాఖా మాత్యులు బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారంనాడు బనగానపల్లె పట్టణంలో ఈద్గా నగర్ , కూరగాయల మార్కెట్, ఆంజనేయస్వామి టెంపుల్ ప్రాంతాల్లో ఆయన పర్యటించి డ్రైనేజి సమస్యలను ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



డ్రైనేజిని పరిశీలిస్తున్న మంత్రి బీసీ



మహిళలను అడిగి సమస్యలను అడిగి తెలుసుకుంటున్న దృశ్యం

అక్కడున్న డ్రైనేజీలు ఎక్కడికక్కడ కూరుకుపోవడంతో ఆయన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పుడే అభివృద్ధి మొదలైందని గత పాలకుల నిర్లక్ష్యం వల్ల అభివృద్ధి కుంటుపడిందని బనగానపల్లె పట్టణంలో డ్రైనేజి అధికారుల నిర్లక్ష్యం వల్ల పేరుకుపోయి డ్రైనేజి వ్యవస్థ అస్థవ్యస్థమైందన్నారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి అభివృద్ధిపై శ్రద్ధ చూపాలన్నారు. విధులపట్ల అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవన్నారు. పట్టణంలో అన్ని డ్రైనేజిలను పూర్తిగా పూడికతీసి పరిసరాలు శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రజలు కూడా ప్లాస్టిక్‌ను , ప్లాస్టిక్ వ్యర్థాలను కాల్వల్లో వేయకుండా పంచాయితీ ట్రాక్టర్‌లలో వేసి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పట్టణంలో వ్యవర్థానాలను సేకరించడానికి కొత్త వాహనాలను కూడా కొనుగోలు చేస్తామని తెలిపారు. పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో డ్రైనేజి సమస్య కొద్ది రోజుల్లో పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు.




మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

## అందరి సహకారంతో...

# మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తాం : ఎమ్మెల్యే బుడ్డా

- ప్రజా సమస్యలపై ప్రజాప్రతినిధులు స్పందించి పరిష్కరించాలి
- బాధ్యతయుత స్థానంలో ఉండి తప్పుచేస్తే సహించను
- నియోజకవర్గప్రజల సంక్షేమాభివృద్దే ధ్యేయం
- శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణ ప్రజలు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులతో కలిసి వారందరికి సహకారంతో మున్సిపల్ అభివృద్ధికి కృషి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తానని శ్రీశైలం నియోజకవవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ పన్నుల శాఖ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మారూఫ్‌ఆసియా, కమీషనర్ హరిప్రసాద్‌ల ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో పలు అంశాలను తీర్మాణం కోసం ఎమ్మెల్యే బుడ్డా ఆధ్వర్యంలో కౌన్సిల్ నందు ఉంచగా వాటిని ఆమోదించడం జరిగింది. ఎమ్మెల్యేగా గెలుపొంది మొదటి సారిగా కౌన్సిల్ సమావేశం జరగడంతో పట్టణ, ప్రజా సమస్యలపై చర్చించడంతో సమవేశం సుదీర్ఘంగా సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత కలిగి ఉంటానని అన్నారు. పట్టణంలో ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారని, ప్రజా సమస్యలను పట్టించుకునే నాథుడే కరువయ్యే పరిస్థితి ఉందన్నారు. మున్సిపల్ శాఖ అస్థవ్యస్థంగా ఉందని, అధికారుల, ప్రజాప్రతినిధుల, ప్రజల సహకారంతో అన్నింటిని సరిదిద్ది మున్సిపాలిటిని సక్రమమైన మార్గంలో నడిపిస్తానని అన్నారు. అత్యంత ప్రధానమైన సమస్య తాగునీటి సమస్య అని, తాగునీటికి శాశ్వత పరిష్కారం చేసేందుకు గతంలో రూ. 120 కోట్ల నిధులు కేటాయించి పనులు ప్రారంభిస్తే వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసి ప్రజా సమస్యలను గాలికొదిలేసిందని అన్నారు. జీతం తీసుకొనేది మున్సిపాలిటిలో పనిచేసేది ప్రజాప్రతినిధుల ఇండ్లలోనా అని మున్సిపల్ సిబ్బందిపై మండిపడ్డారు. బాధ్యతయుతమైన స్థానంలో ఉండి అధికారులు తప్పుచేస్తే ఎంతవారైన సరే ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలందిస్తు వారి సంక్షేమాభివృద్దికి కృషి చేసేయడమే తన ధ్యేయమని, పాలకుడిని కాదని ప్రజలకు సేవకుడనని అన్నారు. మున్సిపల్ పరిధిలో ఎలాంటి పనులు జరిగాయి, కావాల్సినవి ఏమిటో తనకు నివేదిక ఇవ్వాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పట్టణ అభివృద్దే తన దేయమని పార్టీలకు అతీతంగా కౌన్సిలర్ల అందరి సహకారంతో ముందుకు సాగుతానని ప్రతి ఒక్కరు సహకరించి పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి పాతబస్టాండ్‌లోని అంబెద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఎడి రమేష్, మున్సిల్ అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్, మున్సిపల్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య






# విద్యావ్యవస్థకు 'విషమపరీక్ష'




**దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు హాజరైన 'నీట్' పరీక్ష పత్రం ముందే బయటకు వచ్చిందని, పరీక్ష నిర్వహణలో అవకతవకలు జరిగాయనే విషయం పై కేసులు కోర్టు పరిధిలో ఉండగానే జాతీయ అర్హత పరిక్ష (నెట్) ప్రశ్నాపత్రం లీకై పరిక్ష రద్దు కావటం, తరువాత సియస్ఐఆర్ నెట్, నీట్ పీజీ పరిక్షలను వాయిదా వేయడంతో విద్యార్థి లోకం విస్తుపోయింది. నెలల తరబడి కఠోరశ్రమ చేసిన విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారింది. వారి శ్రమ బూడిదలో పోసిన పన్నీరైంది. లీకుల మాఫియా చేతిలో విలవిల్లాడిపోతూ విషమ పరీక్ష నెదుర్కొంటున్న విద్యావ్యవస్థను సమూలంగా సంస్కరించాల్సిన సరైన సమయం ఇదే..!**

ఎంబీబీఎస్ కోర్సులో ప్రవేశానికి నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ ఎగ్జామ్ (నీట్) వ్యవహారం దేశాన్ని కుదిపేస్తోంది. ఏకంగా 67 మందికి ఫస్ట్ ర్యాంకు రావడం, 1563 మందికి గ్రేస్ మార్కులు కలపడం వివాదాస్పదమయ్యింది. 67 మంది విద్యార్థులు ఆలిండియా ఫస్ట్ ర్యాంకును,నూరు శాతం మార్కులతో సాధించడంపై సర్వత్రా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**గందరగోళంలో 'నీట్' కౌన్సిలింగ్ :**

వైద్య విద్యలో ప్రవేశాలకు నిర్వహించే నీట్ పరిక్షలో బీహార్‌లో పేపర్ లీకైనట్లు వచ్చిన వార్తలతో అనేక మంది సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై స్పందించిన కోర్టు విచారణ చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించినా విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా కౌన్సిలింగ్ వాయిదాకు నిరాకరించింది.

ప్రభుత్వ విచారణలో బీహార్‌లో పేపరు లీకైనట్లు ప్రాథమికంగా తేలటంతో దీని భవితవ్యం సందిగ్ధంగా మారింది. మరోవైపు నీట్ పరీక్షలో కొంతమంది విద్యార్థులకు సమయాభావం కారణంగా ఇచ్చిన గ్రేస్ మార్కులు గందరగోళానికి దారితీసాయి. కోర్టు తీర్పుతో ఆ గ్రేస్ మార్కులు రద్దు చేసి వారికి తిరిగి పరిక్ష నిర్వహించాలని నిర్ణయించారు.

**యూజీసీ-నెట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీక్ ..**

ఎన్‌టీఏ నిర్వహించిన నీట్-యూజీ పరీక్షలో అక్రమాలు జరిగాయని ఆరోపణల వివాదం కొనసాగుతుండగానే ఎన్‌టీఏనే జరిపిన యూజీసీ-నెట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీక్ కావడంతో పరీక్ష జరిగిన మరునాడే రద్దు చేసింది. నీట్, నెట్ ప్రశ్నాపత్రాల లీకేజీలు, అవకతవకల ఆరోపణలపై వివాదం కొనసాగుతుండగానే జాతీయ పరీక్ష సంస్థ(ఎన్‌టీఏ) మరో కీలక నిర్ణయం తీసుకుంది. సీఎస్ఐఆర్-యూజీసీ నెట్ (సైన్స్ కోర్సుల్లో పీహెచ్‌డీ ప్రవేశాలు, అసిస్టెంట్ ప్రొఫెసర్, జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌లకు అర్హత పరీక్ష) ను వాయిదా వేస్తున్నట్టు ప్రకటించింది. పరీక్షల కొత్త తేదీలను తర్వాత ప్రకటిస్తామని ఎన్‌టీఏ తెలిపింది.

**నీట్ పీజీ పరిక్ష వాయిదా :**

గందరగోళ పరిస్థితులు నెలకొనడం, ఎన్‌టిఎ విశ్వసనీయత దెబ్బతినటంతో నీట్ పీజీ పరీక్ష సైతం వాయిదా వేసారు. పరిక్ష ముందు రోజు అకస్మాత్తుగా వాయిదా వేయడంతో విద్యార్థులు అయోమయంలో పడి తీవ్ర నిరుత్సాహానికి గురయ్యారు. అనేక వ్యయప్రయాసలకోర్చి చేసిన ప్రిపరేషన్ వృథా అయిందని మధన పడుతున్నారు. కోచింగ్‌లకు వెచ్చించిన వేల రూపాయలను తలచుకొని దిగులుపడుతున్నారు. నీట్ పీజీ పరిక్ష వాస్తవానికి మార్చిలోనే నిర్వహించాల్సి ఉంది. ఈ పరీక్ష ఇప్పటికే మూడుసార్లు వాయిదా పడింది. ఫలితంగా విద్యా కాలెండర్ అస్తవ్యస్తమౌతోంది.

**లీకుకు కారణాలు......**

బై.పి.సి. విద్యార్థుల అంతిమ లక్ష్యం మెడిసిన్‌లో సీటు సాధించడం. అందుకు గల ఏకైక మార్గం 'నీట్' పరిక్షలో మంచి ర్యాంకు సాధించడం. ప్రతి సంవత్సరం దాదాపు 25లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరవుతారు. కానీ ఉన్న సీట్లు సుమారుగా లక్ష మాత్రమే. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 706 మెడికల్ కాలేజీలు ఉండగా వాటిలో 1,08,940 సీట్లున్నాయి. దీనిలో వివిధ రిజర్వేషన్లు, మళ్ళీ నేషనల్ పూల్‌లో కొన్ని సీట్లు ఉంటాయి. ఫలితంగా తీవ్రమైన శ్రమ చేస్తే గాని సీటు రాదు. అందువల్ల అడ్డదారిలో సీటు సంపాదించాలనుకునేవారు అక్రమ మార్గంలో పేపరును పొంది ర్యాంకు సంపాదించడం కోసం దళారులను ఆశ్రయిస్తు న్నారు. వీరికి రాజకీయ నాయకుల అండ, అధికారుల తోడ్పాటు వల్ల పరీక్షా పత్రాలు నల్లబజారుకు వెళుతున్నాయి. ఇటీవల నీట్ ప్రశ్నాపత్రం ఒక్కో విద్యార్థి 30-50 లక్షలకు కొన్నామని చెప్పటం దీనికి నిదర్శనం.




**ఆఫ్‌లైన్‌లో నిర్వహిస్తుండటం**

నీట్‌ను ఆఫ్‌లైన్‌లో నిర్వహిస్తుండటంతో పలు రాష్ట్రాల్లో పేపర్ లీకేజీ ఘటనలు జరుగుతున్నాయి.

**మాస్‌కాపీయింగ్**

కొన్నిచోట్ల పరీక్షా కేంద్రాల్లో మాస్‌కాపీయింగ్ జరుగుతున్నదని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బీహార్, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్. రాజస్థాన్, గుజరాత్ తదితర రాష్ట్రాల్లో ప్రశ్నాపత్రం లీక్ అవడం, ఇన్విజిలేటర్లు సాయం చేయడం వంటి అవకతవకలు జరుగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కారణంగానే ఉత్తరాది రాష్ట్రాల విద్యార్థులకు ఎక్కువ ర్యాంకులు వస్తున్నాయని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తాజా పేపర్ లీకేజీ ఉదంతం అందుకు మరింత బలాన్ని చేకూరుస్తున్నది.

**ఆల్ ఇండియా కోటా**

సాధారణంగా వివిధ రాష్ట్రాల్లోని కళాశాలల్లోని 15 శాతం సీట్లు ఆల్ ఇండియా కోటా కిందికి వస్తాయి. నీట్‌లో మంచి ర్యాంకు వచ్చినవారికే ఈ సీట్లు దక్కుతాయి. అవకతవకల కారణంగా ఉత్తరాది విద్యార్థులకు నేషనల్ పూల్ కోటాలో ఎక్కువ సీట్లు వస్తున్నాయనే విమర్శ ఉంది. ఎయిమ్స్ లాంటి ప్రతిష్ఠాత్మక వైద్య విద్యాసంస్థల్లోనూ వారే ప్రవేశం పొందుతున్నారు.

**పోటీ అధికం**

వైద్య కళాశాలలో ప్రవేశాలకు పోటీ అధికంగా ఉంటుంది. సీట్లు తక్కువగా ఉండటం, అభ్యర్థులు ఎక్కువగా ఉండటమే అందుకు కారణం. దక్షిణాదిలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళలో వైద్య కళాశాలలు పెరిగాయే తప్ప విద్యార్థులకు లభించే సీట్లు మాత్రం పెరగలేదు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 706 మెడికల్ కాలేజీలు ఉండగా వాటిలో 1,08,940 సీట్లున్నాయి. ఉత్తరాదిలో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నదే తప్ప కళాశాలల సంఖ్య పెరగడం లేదు. దక్షిణాదిలో 43,525 సీట్లు ఉండగా, దేశంలోని మిగతా రాష్ట్రాల్లో 65,415 సీట్లున్నాయి. దక్షిణాదిలో భారీగా కళాశాలలు, సీట్లు ఉన్నప్పటికీ విద్యార్థులకు ఆస్థాయిలో మాత్రం ప్రవేశాలు దక్కడం లేదు. టాప్-100 జాబితాలో దక్షిణాది, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థుల సంఖ్య తగ్గుతూ వస్తున్నది.

**నిబంధనలు పాటించక పోవటం**

నీట్ పరీక్షల నిర్వహణలో నిబంధనలు పాటించని విషయం థర్డ్ పార్టీ జరిపిన పరిశీలనలో వెల్లడైంది. దాదాపు నాలుగు వేల కేంద్రాల్లో మే 5న నీట్ పరీక్ష జరగగా 399 కేంద్రాలను థర్డ్ పార్టీ పరిశీలకులు సందర్శించి పరీక్షా కేంద్రాల్లో లోపాలు, నిర్లక్ష్యాన్ని స్పష్టంగా పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం పరీక్ష జరిగే గదిలో రెండు సీసీ కెమెరాలు ఉండాలి. ఇందుకు సంబంధించిన లైవ్ ఫీడ్ నేరుగా ఢిల్లీలోని ఎన్‌టీఏ కేంద్ర కార్యాలయంలోని సెంట్రల్ కంట్రోల్ రూమ్‌లో పర్యవేక్షించాలి. కానీ, 399 పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తే 186 కేంద్రాలలో(46 శాతం) సీసీకెమెరాలు లేవు. ప్రశ్నాపత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌లకు అభ్యర్థులకు పంపిణీ చేసే వరకు సెక్యూరిటీ గార్డు ఉండాలి. కానీ, 68 కేంద్రాల్లో(16 శాతం) స్ట్రాంగ్ రూమ్‌లకు సెక్యూరిటీ గార్డు లేరు. 83 కేంద్రాల్లో విధులకు రావాల్సిన సిబ్బంది, హాజరైన సిబ్బంది వేర్వేరుగా ఉన్నారు.

**నీరుగారుతున్న లక్ష్యం**

దేశవ్యాప్తంగా వివిధ వైద్య కళాశాలల ప్రవేశాలకు నిర్వహించే పరీక్షలన్నిటినీ ఒకే గొడుగు కిందకు తెస్తూ కేంద్రం 2017లో నీట్ పరీక్షను ప్రవేశపెట్టింది. రాష్ట్రాల ఆధ్వర్యంలో జరిగే ప్రవేశాలను కేంద్రం జాతీయ పరీక్ష పేరిట తన గుప్పిట్లోకి తీసుకున్నది. వికేంద్రీకృత పద్ధతిలో ఉండే లొసుగుల తొలగింపు, పకడ్బందీ నిర్వహణ అనే బృహత్తరమైన లక్ష్యంతో ఏర్పాటైన నీట్ లక్ష్యం నీరుగారుతున్నది. ఇప్పటికే తమిళనాడు వంటి రాష్ట్రాలు నీట్ పరీక్షను వ్యతిరేకిస్తున్నాయి.

**ప్రభుత్వ చర్యలు :**

విద్యార్థులు, మేధావుల నుంచీ వత్తిడి రావడంతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. నీట్ అవకతవకలపై సిబిఐ దర్యాప్తుకు ఆదేశించింది.

**ఎన్ టి ఎ ప్రక్షాళనకు కమిటి**

ఇస్రో మాజీ చైర్మన్ కె.రాధాకృష్ణన్ అధ్యక్షతన 7గురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. ఇటీవల నీట్, నెట్ పరీక్షలలో అవకతవకలతో పాటు పరిక్షలను నిర్వహించే ఎన్‌టిఏను సంస్కరించేందుకు ఈ కమిటీ సూచనలు చేస్తుంది. ఈ క్రింది అంశాలపై కమిటీ నివేదిక ఇస్తుంది.

- పరీక్ష నిర్వహణలో వివిధ స్థాయిల్లో చేయాల్సిన సంస్కరణలు, లీకవ్వడానికి ఆస్కారం ఉన్న మార్గాలు, అవి ఎలా నివారించాలో సూచనలు
- స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ పరిశీలన, తీసుకోవాల్సిన చర్యలు.
- అమలులో ఉన్న భద్రతా చర్యలను సమీక్షించి మెరుగుపరచుటకు సూచనలు.
- పేపర్ సెట్టింగ్ విధానం - పరిశీలన - సూచనలు
- ఎన్‌టిఎ ను మరింత సమర్థవంతముగా చేయుటకు సూచనలు.
- ఫిర్యాదులపరిష్కార యంత్రాగాన్ని పటిష్టం చేయడం.

**ఎన్‌టిఎ అధిపతిను ఆ పదవి నుండి తప్పించింది.**

అసమర్ధ నిర్వహణకుగాను ఎన్‌టిఎ అధిపతి సుబీర్ కుమార్ సింగ్‌ను ఆ పదవి నుండి తప్పించింది. 1500 మంది విద్యార్థులకు గ్రేస్ మార్కులు కలపడంలో సింగ్ కీలక పాత్ర వహించారు.

**పబ్లిక్ ఎగ్జామినేషన్స్**
**(ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) చట్టం-2024**

నీట్, యూజీసీ నెట్ పేపర్ లీకులపై దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వెల్లువెత్తిన నేపథ్యంలో, పరీక్షల్లో అక్రమాల కట్టడికి ఉద్దేశించిన చట్టాన్ని కేంద్రప్రభుత్వం నోటిఫై చేసింది. ప్రభుత్వ పరీక్షల (అక్రమాల నిరోధక) చట్టం-2024కి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నాలుగు నెలల కిందటే ఆమోదముద్ర వేయగా, కేంద్రం తాజాగా చట్ట నిబంధనలను నోటిఫై చేసింది. ఈ నెల 21 నుంచే ఈ చట్టం అమల్లోకి రానున్నది. దీని ప్రకారం పోటీ పరీక్షల్లో అక్రమాలు పాల్పడితే గరిష్ఠంగా పదేళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. అలాగే రూ.కోటి వరకు జరిమానా విధించే అవకాశం ఉన్నది. పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) బిల్లు-2024ను లోక్‌సభ ఫిబ్రవరి 6న ఆమోదించగా, 9న రాజ్యసభ ఆమోదించింది. అదే నెల 12న రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు. యూపీఎస్సీ, స్టాఫ్ సెలెక్షన్ కమిషన్, రైల్వేస్, బ్యాంకింగ్ రిక్రూట్‌మెంట్ ఎగ్జామ్స్, ఎన్టీఏ నిర్వహించే పరీక్షల్లో అక్రమాలను నిరోధించేందుకు ఈ చట్టాన్ని తీసుకొచ్చారు.

**తీసుకోవాల్సిన చర్యలు :**

- పరీక్షల పటిష్ట నిర్వహణకు అన్ని స్థాయిలలో చర్యలు తీసుకోవాలి.
- సాధ్యమైనంతవరకు పరీక్షలు ఆన్‌లైన్‌లో నిర్వహించాలి.
- నార్మలైజేషన్ విధానాన్ని శాస్త్రీయంగా అమలు చేయాలి.
- లీకేజీకి పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- చట్టాల అమలు పటిష్టంగా ఉండాలి.
- విద్య ఉమ్మడి జాబితాలో ఉన్నందున సమాఖ్య స్ఫూర్తిని పాటిస్తూ రాష్ట్రాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలి.

**విద్యావ్యవస్థను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసినపుడే పరీక్షలు సజావుగా జరిగి ప్రతిభా వంతులకు సీట్లు వస్తాయి. ప్రతిభ గల, సమర్ధ వ్యక్తులు మాత్రమే దేశ అభివృద్ధికి పాటుపడతారు. అందుకు మార్గం కల్పించేలా తల్లిదండ్రులు విద్యావేత్తలు ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలి.**



- డా॥ వి. సతీష్



కె.రాధాకృష్ణన్ రణదీప్ గులేరియా బీజే రావు

**రాధాకృష్ణన్ కమిటీ**

**కమిటీ ఇదే..**

**చైర్మన్:** కె.రాధాకృష్ణన్ (ఇస్రో మాజీ చైర్మన్)

**సభ్యులు**

- రణదీప్ గులేరియా (ఢిల్లీ ఎయిమ్స్ మాజీ డైరెక్టర్)
- బీజే రావు (హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ వైస్ ఛాన్సలర్)
- కె.రామమూర్తి (మద్రాస్ ఐఐటీ గౌరవ ప్రొఫెసర్)
- పంకజ్ బన్సల్ (పీపుల్ స్ట్రాంగ్ సహ వ్యవస్థాపకుడు, కర్మయోగి భారత్ బోర్డు సభ్యుడు)
- ఆదిత్య మిత్తల్ (ఢిల్లీ ఐఐటీ డీన్)
- గోవింద్ జైశ్వాల్ (కేంద్ర విద్యాశాఖ సంయుక్త కార్యదర్శి)

## మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే టెస్ట్ ర్యాంక్ ఫలితాలు ఆన్లైన్లో చూసుకోండి

**ప్రిన్సిపల్ ఎం. షబానా బేగం..**

**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్:** ఈనెల 20, 21వ తేదీలలో మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలకు సంబంధించి ఈ నెల 20, 21వ తేదీ జరిగిన ఆరవ తరగతి, ఏడవ తరగతి, 8వ తరగతి, 9వ తరగతికి జరిగిన బ్యాక్ లాగ్ టెస్ట్ పరీక్ష ఫలితాలను శుక్రవారం ఆన్లైన్ లో విడుదల చేసినట్లు ప్రిన్సిపల్ ఎం షబానా బేగం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టెస్ట్ పరీక్ష రాసిన విద్యార్థినీలు ఆన్లైన్లో సైట్ mjpap-bcwreis.apcfss.in ఓపెన్ చేసి ఆధార్ కార్డు, డేట్ అఫ్ బర్త్, మొబైల్ నెంబర్ తో చెక్ చేసుకోవాలని తెలియజేశారు. త్వరలోనే పాసైన విద్యార్థినీలకు కౌన్సిలింగ్ ఉంటుందని తెలియజేశారు.

## కాలనీలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూస్తాం

● ఆదోని ఏఈ నాగభూషణం ● నేటి దినపత్రిక 'సూర్య' కథనానికి స్పందన

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** బీవీఆర్ ఎస్టేట్ కాలనీలో విద్యుత్ సరఫరా సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని విద్యుత్ శాఖ ఆదోని డీ1 ఏఈ నాగభూషణం తెలిపారు. శుక్రవారం నేటి దినపత్రిక 'సూర్య'లో ప్రచురితమైన 'బీవీఆర్ ఎస్టేట్ కాలనీలో వీడని కరెంటు కష్టాలు' అనే కథనానికి ఆయన స్పందించారు. ప్రతిచోటా విద్యుత్ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు ఎలాంటి విద్యుత్ సమస్యలు రాకుండా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. మరో మూడు, నాలుగు రోజులలో బీవీఆర్ ఎస్టేట్ కాలనీలో విద్యుత్ ఉపకరణాలు అమర్చి మరమ్మతులు చేపడుతామన్నారు. ఈ కాలనీకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేస్తామని ఏఈ వెల్లడించారు.

## కూటమి ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం



**డోన్ ,మేజర్ న్యూస్:** బిజెపి జనసేన టిడిపి కూటమి తోనే ప్రజాసంక్షేమం సాధ్యమని ఆదోని కూటమి ఎమ్మెల్యే పార్థ సారధి అన్నారు. శుక్రవారం డోన్ పట్టణానికి చెందిన వైష్ణవి హాస్పిటల్ అధినేత వెంకటేశ్వర్లు, జనసేన నాయకుడు గణేష్ లు ఎమ్మెల్యే పార్థసారదని కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ వైసిపి అనాచకాలతో విసిగిపోయిన ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మీ రామయ్య, విజయ్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



అబేట్ పిచికారి చేస్తున్న దృశ్యం

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆళ్లగడ్డ సబ్ యూనిట్ మలేరియా నివారణ అధికారి శివచంద్రారెడ్డి తెలిపారు. మండలంలోని శెట్టివీడు గ్రామంలో డెంగ్యూ కేసు నమోదు కావడంతో ఆయన గ్రామంలో పర్యటించి పారిశుద్ధ్యంను పరిశీలించారు. ఈ సందర్భంగా మురికి నీరు నిలువ ఉన్నచోట అబేట్ పిచికారి చేయించారు. అలాగే డెంగ్యూ నమోదైన ఇంటి యందు పైరత్రమ్ పిచికారి చేయించి గ్రామంలోని ఇంటింటికి వెళ్ళి జ్వరాలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తమఇంటి పరిసరాలను శుభ్రంగాఉంచుకోవాలంటూఅవగాహన కల్పించారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేసారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి దస్తగిరి,ఆరోగ్య విస్తరణాధికారి వెంకటేశ్వర్లు,ఎంఎల్హెచ్పి వాణి,ఏఎన్ఎం నిర్మల,ఆశ కార్యకర్త రేష్మా తదితరులు పాల్గొన్నారు.

## బాచేపల్లి తాండాలో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు



**ఆళ్లగడ్డ,మేజర్న్యూస్ :** ఆళ్ళగడ్డ మండలం, బాచేపల్లి తాండాలోని సంత్శ్రీసేవాలాల్ మహారాజ్ మందిరం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న తితిదే ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిశాయి. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యతృప్తదాస్, శీల హరిదాస ఠాకూర్ దాస్, ఉపాధ్యాయులు తల్లం వెంకటేశ్వర్లు చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ముగింపు సందర్భంగా బాచేపల్లి పురోహితులు వెల్లాల రఘు నాథ శర్మ వైదిక ధర్మం లోని ఆచారాలను, అందులోని పరమార్థాలను సోదాహరణంగా వివరించి, భక్తులందరితో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహింపచేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు టి.వి. వీరాంజనేయరావు, పూజారి మూడే గోవింద స్వామి, రాజా నాయక్, నరసింహ నాయక్, వెంకట నాయక్, సేవా నాయక్, బుక్యే ధనకా నాయక్, బుక్యే కృష్ణానాయక్, పాల్గొన్నారు.

## అందరి సహకారంతో పట్టణ అభివృద్ధికి అడుగులు వేద్దాం..

**అజెండా అంశాలన్నీ కౌన్సిల్ ఆమోదం**
**త్రాగునీటి, మలేరియా వంటిపై చర్యలు తీసుకోవాలి**
**కూటమి ప్రభుత్వం విజయం పట్ల స్వీట్లు పంచిన టీడీపీ సభ్యులు**
**ప్రశాంతంగా ముగిసిన కౌన్సిల్ సమావేశం**



కౌన్సిల్ లో హాజరైన సభ్యులు



మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లకు స్వీట్లు తినిపిస్తున్న టీడీపీ కౌన్సిలర్లు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్మన్ డాక్టర్ రఘు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. కౌన్సిల్ సమావేశంలో 29 అజెండు అంశాలు అన్నింటిని కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా ముందుగా టీడీపీ ఫ్లోర్ లీడర్ దయసాగర్ మాట్లాడుతూ రాష్ట్రం ఎన్డీఏ కూటమి విజయం పట్ల ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి తరుపున కౌన్సిల్ లో పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేగా గెలిచిన బీవీ జయనాగేశ్వరరెడ్డికు శుభాకాంక్షలు తెలిపారు. 1 నుండి 29అజెండాఅంశాలనుఆమోదం తెలిపినట్లు ఆమోదించారు. అందరూ అన్నదమ్ములగా కలిసిఎటువంటి అడ్డంగాలు కలగకుండా పట్టణాభివృద్ధి కృషి చేయాలి అన్నారు. పట్టణ అభివృద్ధికి కౌన్సిల్లో పాలకపక్షంలో ఉన్న మేమందరం సహకరిస్తామని, మీరు కూడా సహకారం అందించాలన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రఘు మాట్లాడుతూ అధికారుల సహకారంతో 14వ ఆర్థిక సంఘం నిధులు ద్వారా వార్డులు అభివృద్ధి పనులు చేసి ముందుకు వెళ్ళామని,ఇలాగే పరస్పర సహకారంతో ముందుకు సాగాలన్నారు. వర్షాకాలం దృష్ట్యా డ్రైనేజీలు పరిశుభ్రత, తాగునీటి సమస్యను తలెత్తకుండా, మలేరియా వంటి వాటిపై అధికారులు జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆయా వార్డుల కౌన్సిలర్లు మాట్లాడుతూ మరమ్మతులకు గురైన విద్యుత్ స్తంభాలను తొలగించి నూతనంగా ఏర్పాటు చేయాలని, వార్డులో మంజూరైన సీసీ రోడ్డులను పూర్తి చేయాలని, తాగునీటి సమస్య రాకుండా వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వరరెడ్డి సహకారంతో అభివృద్ధిపనులనువేగవంతంగా పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు పట్ల టీడీపీ కౌన్సిలర్లు దయాసాగర్, రాందాస్ గౌడ్ లు చైర్మన్ తో పాటు, వైస్ చైర్మన్, కౌన్సిల్ సభ్యులకు, అధికారులకు స్వీట్లు పంచిపెట్టారు. అయితే గత కౌన్సిల్ సమావేశాల్లో పాలకపక్షం ప్రతిపక్షం మధ్య వివిధ సమస్యలపై గందరగోళ వాతావరణం నెలకొనేది. సార్వత్రిక ఎన్నికల తర్వాత నూతన ప్రభుత్వం ఏర్పాటు తర్వాత జరిగిన మొదటి కౌన్సిల్ సమావేశం ప్రశాంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, డి ఈ మనోహర్ రెడ్డి, టిపిఓ గోపాలకృష్ణ, మేనేజర్ వరప్రసాద్, ఆర్ ఓ బేబీ, ఏఈలు శరత్ కుమార్ రెడ్డి, మదన్, శాని టరీ ఇన్స పెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి.. కాతా రమేష్ రెడ్డి

**విద్యార్థులకు సకల సదుపాయాలు సిద్ధం .. కాతా**
**విద్యార్థులకు బ్యాగులు యూనిఫామ్ పంపిణీ**



విద్యార్థులకు బ్యాగులు యూనిఫామ్ పంపించేస్తున్న దృశ్యం

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మిడుతూరు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు యూనిఫామ్ ,బ్యాగ్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల టిడిపి కన్వీనర్ కాతారమేష్‌రెడ్డి కాతావిష్ణువర్ధన్‌రెడ్డి ప్రిన్సిపాల్ సలీం చేతుల మీదుగా యూనిఫామ్ బ్యాగ్స్ షూస్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా కాతా రమేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధికిటిడిపి ప్రభుత్వం కృషి చేస్తుందని చేస్తుందని కాతా రమేష్ రెడ్డి అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని గ్రామానికి మండలానికి జిల్లాకు మంచి పేరు తేవాలని అందరి మన్ననలు పొంది అంబేద్కర్ అబ్దుల్ కలాం లాంటి మేధావులుగా తయారయ్యే తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆయన ఆకాంక్షించారు చదువుకుంటే పేదరికాన్ని ప్రార దొలవచ్చని విద్యావంతులుగా తయారై మంచి పేరు తేవాలని ఆయన ఆకాంక్షించారు అనంతరం కాతా విష్ణు మాట్లాడుతూ కొండ నిఖిత అనే అనే విద్యార్థిని స్కూలుకు మండలానికి మంచి పేరు తెచ్చిందని అలా ప్రతి ఒక్క విద్యార్థి చదువులో రాణించాలని చదువుకుంటే పది మందికి విద్యాదానం చేయవచ్చని ఆయన అన్నారు విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించే విధంగా కృషి చేయాలని ఈ యొక్క ఆదర్శ పాఠశాలలో చదువుకోవాలంటే చాలామంది విద్యార్థులకు సీట్లు దొరకడం లేదని దొరికిన వారు సద్వినియోగం చేసుకొని ముందడుగు వేయాలని స్కూల్లోనే విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులను గౌరవంగా చూసుకొని చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా మంచి విద్యను అభ్యసించాలని తల్లిదండ్రులు కూడా ఇంటి దగ్గర క్రమశిక్షణ మెలగాలని సూచించారుతోటి విద్యార్థులతో పోటీపడి చదువులో రాణించే విధంగా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకుబ్యాగ్స్ యూనిఫామ్ తదితరు కీట్‌ను ప్రిన్సిపల్ సలీం వైస్‌ప్రిన్సిపాల్ గోవిందు విద్యార్థులకు విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయలక్ష్మమ్మకాతా హరి సర్వోత్తమ్ రెడ్డి, యరబం ప్రమోద్ రెడ్డి, మాజీ ఎంపిటిసి నారాయణ ఐ టీడీపీ కన్వీనర్ ఇంతియాజ్ భాషా, డీలర్ లక్ష్మీనారాయణ చాంద్ బాషా, పిఇటీఊర్మిళ ,సుమలత తదితర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో ఉండాలి-ఏడీఏ రామ్మోహన్‌రెడ్డి

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** రైతు భరోసా కేంద్రాలలో సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలని ఆళ్లగడ్డ వ్యవసాయ సహాయ సంచాలకులు రామ్మోహన్ రెడ్డి కోరారు. చాగలమర్రి పట్టణంలోని మూడవ ఆర్‌బికేలో ఆయన సిబ్బందితో వివిధ వ్యవసాయ శాఖ కార్యక్రమాల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎ.డి.ఎ మాట్లాడుతూ ప్రతి రైతు భరోసా కేంద్ర సిబ్బంది రైతులకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సలహాలు సూచనలు అందిస్తూ పంటకు కావలసిన ఎరువులు, కలుపు, పురుగుల యాజమాన్యంపై అవగాహన కల్పించాలన్నారు. రైతుల నుండి వివరాలు సేకరించి వారికి అవసరమైన ఎరువులు ఆర్.బి.కె లో అందుబాటులో ఉంచాలని తెలిపారు. అదే విధంగా పి.ఎం.కిసాన్ లబ్దిదారులలో 5% వెరిఫికేషన్ ఈ నెల 29 లోపు పూర్తి చేయాలని లేనిచో వారు అనర్హులు అవుతారనే విషయం సంబంధిత రైతులకు తెలిపి వెరిఫికేషన్ పూర్తి చేయాలన్నారు. ఆర్.బి.కె సిబ్బంది రైతులను సంప్రదించి భూసార పరీక్షలకు మట్టి నమూనాలను సేకరించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఏఓ రంగనేతాజి, ఆళ్ళగడ్డ టెక్నికల్ ఎ.ఒ నాగేంద్ర ప్రసాద్, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ

సూర్య



# ఉపాధి హామీ పనుల పరిశీలన



ఉపాధి హామీ కూలిలతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు



కౌలూరులోని అంగన్‌వాడీ కే ంద్రంలో కందిపప్పు ప్యాకెట్లను తూకం వేస్తున్న కలెక్టర్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కూలీలకు కల్పిస్తున్న పనులు నాణ్యతగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు నీటి యాజమాన్య సంస్థ అధికారులు ఆదేశించారు. శుక్రవారం పాణ్యం మండలం కౌలూరు గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద కేసీ కెనాల్‌లో పూడికతీత పనులను పరిశీలించారు. ఈసందర్భంగా డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ కౌలూరు గ్రామంలో మేజర్ కెనాల్‌లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పూడికతీత పనులు నాణ్యతగా ఉండాలని ఆదేశించారు. గ్రామంలో 71మంది కూలీలు పూడికతీత పనులలో పాల్గొన్నారని డ్వామా పీడీ కలెక్టర్‌కు వివరించారు. 245జాబ్‌కార్డులు ఉండగా 234మందికి పనులు కల్పించామన్నారు. గత మూడు నెలలుగా కూలీల సరాసరి రేటు రూ.260లు ఉండగా ప్రస్తుత మాసంలో రూ.280లు కూలీలతో పనులు చేయడం జరుగుతుందన్నారు. ఎస్సీ కుటుంబాలలో 128మందికి జాబ్ కార్డులు ఉండగా 106 కుటుంబాలకు పనులు కల్పించామన్నారు. మేజర్ కెనాలలో 3.34లక్షల నిధులతో ప్రారంభించిన పూడికతీత పనులు జూన్ రెండో వారం నుంచి పనులు చేస్తున్నట్లు కలెక్టర్‌కు తెలిపారు. సంబంధిత పనులను కలెక్టర్ పర్యవేక్షిస్తూ నాణ్యంగా రైతులకు ఉపయోగపడేలా పనులు చేయాలని సూచించారు. కూలీల సరాసరి రేటు పెరిగేలా పనులు చేయించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో డ్వామా పీడీ రామచంద్రారెడ్డి, ఏపీడీ బాలాజీ నాయక్, ఎంపీడీఓ భాగ్యలక్ష్మి, ఏపీఓ విజయరాణి ఇతర సిబ్బంది కలెక్టర్ వెంట పాల్గొన్నారు. అనంతరం కౌలూరు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పర్యవేక్షించారు. కేంద్రంలోని హాజరైన విద్యార్థులు, హాజరు పట్టీని ఇతర రిజిష్టర్లను పరిశీలిస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. బరువు తక్కువగా ఉనన పిల్లలు గర్భిణీ స్త్రీలు, బాలింతలకు ప్రభుత్వం నిర్ధేశించిన ప్రకారం పోషకాహార పదార్థాలను క్రమం తప్పకుండా ఇవ్వాలని సిబ్బందిని ఆదేశించారు. సంపూర్ణ పోషణ అభియాన్ పథకం కింద గర్భిణీ స్త్రీలకు పోషక ఆహార కిట్లు, ఫోలిక్ ఆసిడ్ టాబ్లెట్లను పంపిణీ చేయాలన్నారు. స్త్రీ సంక్షేమ శాఖ పిడి నిర్మల, నంద్యాల సీడీపీఓ తదితరులు పాల్గొన్నారు.

# మహానంది ఆలయ ఈఓగా శ్రీనివాసరెడ్డి

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది ఆలయ నూతన ఈఓగా శ్రీనివాసరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం దేవస్థాన కార్యాలయంలో ఈఓ చంద్రశేఖర్ రెడ్డి నుంచి బాధ్యతలు తీసుకున్నారు. ముందుగా ఆయన శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామివార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దేవస్థాన కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు జిల్లా కోటప్ప కొండ దేవస్థానం ఈఓగా విధులు నిర్వహి స్తున్న ఆయనకు పూర్తిస్థాయి అదనపు బాధ్యతలతో మహానంది ఈఓగా బాధ్యతలు అప్పగిస్తూ దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారిచేసింది. దీంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈఓగా బాధ్యతలు తీసుకున్న ఆయనకు పలువురు సత్కరించారు.



మహానంది ఈఓగా బాధ్యతలు స్వీకరిస్తున్న ఈఓ



మాజీ ఈఓకు వేద ఆశీర్వచనాన్ని అందిస్తున్న వేద పండితులు

**మాజీ ఈఓకు ఘన వీడ్కోలుః**

విద్యాశాఖ నుండి దేవాదాయ శాఖకు డిప్యుటేషన్‌పై వచ్చి మహానంది ఈఓగా బాధ్యతలు నిర్వహించిన కాపు చంద్రశేఖర్ రెడ్డికి ఘనంగా వీడ్కోలు పలికారు. నూతన ఈఓకు బాధ్యతలు అప్పగించిన అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాన్ని అందించగా అధికారులు శేష వస్త్రంతో, జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు ఎర్రమల మధు, ఓంకారం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# దారి మళ్లించిన రూ.8,629 కోట్లు ఇప్పించండి

- ★ దారి మళ్లింది నిజమేనని ధృవీకరించిన పంచాయతీరాజ్ మంత్రి పవన్‌కళ్యాణ్
- ★ బాధ్యులైన ఉద్యోగులను కఠినంగా శిక్షించాలి
- ★ రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ప్రధాన కార్యదర్శి బిర్రుప్రతాప్‌రెడ్డి



**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** వైకాపా ప్రభుత్వం గ్రామపంచాయితీల నుండి దొంగలించిన 8,629 కోట్ల రూపాయలను తిరిగి పంచాయితీల ఖాతాలలో జమ చేయాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి తెదేపా ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం కర్నూలులో ఆయన విలేకరులతో మాట్లాడారు. పంచాయతీరాజ్ శాఖా మంత్రి పవన్ కళ్యాణ్ ఈ విషయంపై విచారణకు ఆదేశించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ నిధులను దారి మళ్ళించిన అధికారులపై ఉన్నత స్థాయి విచారణ జరిపించి బాధ్యులైన అధికారులను కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. నాలుగు సంసత్సరాలుగా 12,918 గ్రామపంచాయతీలకు కేంద్రప్రభుత్వం 14, 15 ఆర్థిక సంఘాల ద్వారా, ఉపాధి హామీ పథకం ద్వారా వేల కోట్ల రూపాయల నిధులు విడుదల చేస్తే అప్పటి రాష్ట్ర ప్రభుత్వం వాటిని దారి మళ్లించిన విషయాన్ని గల్లీ నుండి ఢిల్లీ దాకా వినిపించామని ఆయన గుర్తు చేశారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే అధికారులతో సమీక్షలో పంచాయతీల నిధులు గత ప్రభుత్వ హయాంలో దుర్వినియోగం అయ్యాయని పవన్‌కళ్యాణ్ ధృవీకరించారని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల ఖాతాల నుండి సర్పంచ్‌లకు తెలియకుండా దొంగలించి దారి మళ్లించిన 8,629 కోట్ల రూపాయల నిధులను పంచాయతీలకు తిరిగి ఇవ్వాలని తాము కోరుతున్నామని, అలా చేయకపోతే మళ్లీ ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.

# నేడు కోర్టుల్లో లోక్‌అదాలత్

**కర్నూలులీగల్, మేజర్‌న్యూస్ :** ప్రజలకు సత్వర న్యాయం అందజేయడం లక్ష్యంగా నేడు ఉమ్మడి జిల్లాలోని అన్ని కోర్టుల్లోనూ లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూరి ఎన్ . శ్రీనివాసరావు, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకటశేషాద్రి తెలిపారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు ఉపయోగించుకుని తమతమ కేసులను రాజీ పూర్వకంగా పరిష్కరించుకోవాలని వారు సూచించారు.

# డ్రై డే పాటిస్తే వ్యాధులు దూరం

**కర్నూలు నగరం, మేజ ర్‌న్యూస్:** ప్రతి శుక్రవారం ప్రజలు డ్రై డే పాటిస్తే సీజనల్ వ్యాధులు దూరమవుతాయని నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవతేజ అన్నారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంపై శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, సెక్రటరీలు, ఆరోగ్య సహాయకులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా కమిషనర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర వ్యాప్తంగా తమ సిబ్బంది ఇంటింటికి తిరిగి పాతటైర్లు, బాటిళ్లు, బొండాలు, ఎయిర్‌కూలర్లు, డబ్బాలు, పులకుండీలు వంటి వాటిలో నిల్వ ఉన్న నీటిని తొలగించారన్నారు. వాటి వల్ల ల్వారాలు పరిగి దోమలు ప్రబలుతాయనే విషయాన్ని ప్రజలకు సిబ్బందికి అవగాహన కల్పించారన్నారు. అపరిశుభ్రమైన ప్రాంతాలో్ల బ్లీచింగ్ పౌడర్ చల్లి, యాంటీ లార్వా, సోడియం హైపో క్లోరైట్ క్రిమిసంహారకాలను స్ప్రే చేసినట్లు కమిషనర్ పేర్కొన్నారు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా ఇంటి పరిసర ప్రాంతాలోల నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలు తగు స్వీయ జ్రాత్తు తీసుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.



పారిశుధ్య పనులు చేస్తున్న దృశ్యం

## అందుబాటులో లేని

# బనగానపల్లె విద్యాశాఖ అధికారులు

### - ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయులు

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** బనగానపల్లె విద్యాశాఖ కార్యాలయంలో అధికారులు అందుబాటులో లేక అటు ఉపాధ్యాయులు ఇటు విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బందులకు గురవుతున్నారు. బనగానపల్లె మండలంలో ఇద్దరు విద్యాశాఖ అధికారులు పని చేస్తున్నారు. అందులో ఒకరు స్వరూప కాగా మరోకరు శ్రీనివాసులు ఇరువురు విద్యాశాఖ అధికారులు ఉంటే పని సులువు కావడంతోపాటు అటు విద్యార్థులకు ఇటు ఉపాధ్యాయులకు ఎంతో మేలు జరుగుతుందని అనుకున్నారు. అయితే సదరు అధికారులు మాత్రం విద్యాశాఖతో మాకేం పని అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఉదయం 10గంటలకు హాజరు కావాల్సింది వీరు నంద్యాలలో నివాసం ఉంటూ చుట్టపు చూపుగా బనగానపల్లెకు మధ్యాహ్నం 1గంటకు వచ్చి వెలుతున్నారు. పాఠశాలలు ప్రారంభమైన తరుణంలో అటు పాఠ్య పుస్తకాలు, బ్యాగులు, యూనిఫాం, తదితర వాటిని రిసీవ్ చేసుకుంటూ అక్కడున్న సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. మామూలుగా ఎం.ఈ.వోలు దగ్గరుండి మెటీరియల్ అంతా రిసీవ్ చేసుకోవాల్సిన అవసరం ఉంది అయితే సదరు అధికారులు అందుబాటులో లేకపోవడంతో కిందిస్థాయి ఉద్యోగులే నెట్టుకొస్తున్నారు. ఉపాధ్యాయులు వారి సర్వీస్‌పరమైన అంశాల మీద ఎం.ఈ. వోను కలవాల్సి వస్తే వారు అందుబాటులో ఉండటం లేదు. అంతేకాక సదరు అధికారుల పెట్టిన ఇబ్బందుల కారణంగా అక్కడ ఉన్న ఆఫీసు స్టాఫ్ , డేటా ఎంట్రీ ఆపరేటర్, అకౌంటెంట్, ఎం.ఐ.ఎస్ కోఆర్డినేటర్ ఖాళీ కావడం గమనార్హం.

**ప్రవేటు పాఠశాలలపై మక్కువ**

ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ విద్య అందేలా చూడాల్సిన ఈ విద్యాశాఖ అధికారులు ప్రవేటు పాఠశాలలపై అతి ప్రేమతో పని చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. పట్టణంలో ప్రవేటు, కార్పోరేట్ పాఠశాలలు అని చెప్పుకుంటూ ఎల్.కె.జి విద్యార్థులకు కూడా 20 నుండి 30వేల వరకు వసూలు చేస్తున్నా దీనికి మాత్రం కనిపించడం లేదు. అధిక ఫీజులు కట్టలేక విద్యార్థుల తల్లిదండ్రులు లబోదిబో మంటున్నా ప్రభుత్వ జీతం తీసుకుంటూ ప్రవేటు పాఠశాలలకు ఊడిగం చేస్తున్న ఈ అధికారులను ఏమనాలని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. విద్యా సంవత్సరం మొదలై కొన్ని పాఠశాలలు వ్యాపారం చేస్తున్నా ఇప్పటిదాక ఒక్క పాఠశాలను కూడా తనిఖీ చేసి పీజులు ఎలా ఉన్నాయి విద్యార్థులకు విద్య ఎలా అందుతుంది సక్రమంగా అనుమతులకు లోబడి పాఠశాలలు ఉన్నాయా లేదా అని ఏ ఒక్క ప్రవేటు పాఠశాలకు తనిఖీకి వెల్లలేదంటే ఆ పాఠశాలలపై వారికి ఎంత అభిమానమో అర్థమవుతుంది. మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులలో కూడా ఒక సంఘం కనుసన్నల్లో పని చేస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సదరు అధికారులు కళ్లు తెరిచి తీసుకుంటున్న జీతానికి న్యాయం చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.



ఖాళీగా ఉన్న మండల విద్యాశాఖ